ప్రజాశక్తి
ప్రకాశం
గురువారం
జనవరి-4
2017
16 పేజీలు

నిరసనలు.. నిలదీతలు


కనిగిరిలో ఖాళీ బిందెలతో నిరసన తెలిపేందుకు వచ్చిన మహిళలు

5వ విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం బుధవారం జిల్లాల్లో పలుచోట్ల రసాభాసగా సాగింది. పలు సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను స్థానికులు నిలదీశారు. సమస్యలు పరిష్కరించలేని జన్మభూమి ఎందుకని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలన్నీ టిడిపి వారికే ఇస్తున్నారని ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా ఎమ్మెల్యే ఆమోదం ఉన్న వారికే పింఛన్లు మంజూరు చేస్తున్నారని అక్కడక్కడా వ్యతిరేకత వ్యక్తమైంది. కనిగిరిలో తాగునీటి సమస్యపై మహిళలు ఖాళీ బిందెలతో జన్మభూమి కార్యక్రమంలో నిరసన తెలిపారు. వలేటివారిపాలెంలో ఇదే సమస్యపై అధికారులను స్థానికులు ప్రశ్నించారు. పొదిలి, ముండ్లమూరు మండలాల్లో పింఛన్ల సమస్యపై స్థానికులు ఆగ్రహించారు. వెలిగండ్ల మండలంలో మౌలిక సదుపాయాల కొరతపై అధికారులను నిలదీశారు.

- 5వ విడత 'జన్మభూమి-మాఊరు'లో పలుచోట్ల రసాభాస
- కనిగిరిలో ఖాళీ బిందెలతో నిరసన
- పింఛన్ల మంజూరు చేయడం లేదని అక్కచెరువులో ఆగ్రహం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నగర పంచాయతీ పరిధిలోని 3,4 వార్డులకు సంబంధించి 5వ విడత జన్మభూమి కార్యక్రమం శంఖవరంలోని రామాలయం వద్ద బుధవారం జరిగింది. ఉదయం 9గంటలకు ప్రారంభం కావాల్సిన జన్మభూమి మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్ ఆలస్యంగా రావడంతో సభ 11.30కు మొదలైంది. కేవలం పింఛన్ లబ్ధిదారులు మాత్రమే అప్పటిదాకా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఖాళీ బిందెలు తీసుకుని వార్డుకు చెందిన మహిళలు సభా ప్రాంగణానికి వచ్చి నిరసన తెలిపారు. 'గుక్కెడు నీరు దొరక్క గొంతెండుతోందని, బోర్లు అడుగంటిపోయాని, పలుమార్లు నూతన బోర్లు వేయాలని, ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరినా పట్టించుకోని మీరు మా వార్డులో జన్మభూమిని ఎందుకు ఏర్పాటుచేశారు? మా సమస్యను తీర్చలేని జన్మభూమి గ్రామ సభలను మావార్డులో పెట్టొద్దు. వెళ్లిపోండి' అని అధికారులు, ప్రజాప్రతినిధులపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అర్హత ఉన్నా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు మంజూరు చేయడం లేదు. అంతా రాజకీయం చేస్తున్నారు. అలాంటప్పుడు ఏ మోహం పెట్టుకొని ఈ సభ నిర్వహిస్తున్నారు? ఈసారి ఎన్నికల్లో ఓట్లు అడగటానికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం. అర్హత ఉన్న వారికి ఇవ్వకుండా ఎమ్మెల్యే కదిరి బాబూరావు సంతకం పెట్టిన దరఖాస్తులకే పింఛన్లు ▶ 10లో





చీరాలలో విద్యార్థుల ప్రదర్శన, ముందు భాగాన లక్ష్మణరావు


బహిరంగ సభలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

రూ.15000 కోట్లతో మున్సిపాల్టీల అభివృద్ధి చేస్తాం : మంత్రి నారాయణ ▶ 6లో

కార్పొరేట్ సంస్థలపై ఉన్న శ్రద్ధ

ప్రజలపై ఏది?

మాజీ ఎంఎల్‌ఎసి కెఎస్ లక్ష్మణరావు

చీరాలలో ఉత్సాహంగా ప్రారంభమైన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 40వ మహాసభలు

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 40వ మహాసభలు బుధవారం చీరాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు నగరంలో ప్రదర్శన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ▶ 16లో

తాగునీటి భద్రతకు

రూ.2024 కోట్లతో ప్రతిపాదనలు

ఎమ్మెల్యే అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్ వినయ్‌చంద్ ▶ 16లో

సబ్‌ప్లాన్ నిధులతో

దళితవాడల అభివృద్ధి

జూపూడి ప్రభాకర్ ▶ 3లో


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ఒంగోలుటౌన్ : జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు సంవత్సరం వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటి డిమాండ్ చేసింది. సిఐటియు జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశం బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సిటు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మజుందర్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్ణయాలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు తెలియజేశారు. జిల్లాలో సంతనూతలపాడు, పొదిలి, వై పాలెం, త్రిపురాంతకం , తదతర పంచాయతీలలో పారిశుద్ధ్యం, మంచి నీటి సరఫరా, వీధిలైట్లు, బిల్ కలెక్టర్లుకు గత మూడు నుండి సంవత్సరం వరకు వేతన బకాయిలు ఉన్నాయన్నారు. తక్షణమే వేతన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు జిఓనెం 151 ప్రకారం పెరిగిన వేతనాలు వెంటనే అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసిందన్నారు. ఈ రంగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు ఆఫీస్‌బేరర్స్ పాల్గొన్నారు.

కూలిరేట్లు పెంచాలని బాపూజి మార్కెట్‌కాంప్లెక్స్ వద్ద ధర్నా ...

ఒంగోలుటౌన్ : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకను గుణంగా కూలిరేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ నగర ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాపూజి మార్కెట్ కాంప్లెక్స్‌వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు యస్‌డి సర్దార్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రతి మూడు సంవత్సరాల కొకసారి యాజమానులు, కార్మికుల మధ్య చర్చలు జరిపి కూలిరేట్లు ఒప్పందం చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం మూడు సంవత్సరాలు గడిచిన కూలిరేట్లు పెంచకపోవడం దారుణమన్నారు. చాలిచాలని కూలిరేట్లుతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే కూలిరేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడారు. కార్యక్రమంలో ముఠా కార్మికసంఘం అధ్యక్షులు కందుకూరి సుబాన్ నాయుడు అధ్యక్షత వహించారు. ఎఐటియుసి నగర కార్యదర్శి ఎస్‌కె మస్తాన్, సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, యు వెంకటేశ్వర్లు, బి సుబ్బారావు,పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ప్రజాశక్తి-చీరాల రూరల్

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మాజీ మున్సిపల్ ఛైర్మన్ అందె కస్తూరిభాయి, ఛైర్మన్ మోదడుగుల రమేష్‌బాబు అన్నారు. సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా కెవిపిఎస్, బిసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా సావిత్రీభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బిసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా కళాశాలలో బుధవారం సావిత్రీభాయి పూలే 187వ జయంతి సభ నిర్వహించారు. సభలో బిసి ఫెడరేషన్ అధ్యక్షులు యెనుమల యానాదిరావు, సిహెచ్ మస్తాన్‌రావు, మండా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాపనమ్మ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో లింగం జయరాజు, దేవతోటి నాగేశ్వరరావు, పి సాయిరాం, కె యలమంద, ఎం వసంతరావు, జి గంగయ్య, గవిని నాగేశ్వరరావు, డి నారపరెడ్డి, ఎన్ బాబూరావు పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలోని కుంకలమర్రు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీభాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిటిసి సభ్యురాలు రావి రాజేశ్వరి సావిత్రీభాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

చీరాల : స్థానిక విఆర్ఎస్అండ్‌వైఆర్ఎన్ కళాశాల ఆడిటోరియంలో సావిత్రీభాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ఎం బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బ్రహ్మయ్య, కార్యదర్శి అడ్డగడ వేణుగోపాల్ మాట్లాడుతూ సావిత్రీభాయి పూలేను ఆదర్శంగా తీసుకుని మహిళలు సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సావిత్రీభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ అధ్యాపకురాలు ఎంకాం హెడ్ డాక్టర్ బండారుపల్లి రాధను ఘనంగా సన్మానించారు.


సావిత్రీభాయిపూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సావిత్రీభాయిపూలే చిత్రపటానికి బాపట్ల పార్లమెంట్ వైఎస్సార్‌సిపి ఇన్‌ఛార్జ్ వి అమృతపాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి స్టేట్ సెక్రటరీ, బిసి అధ్యయన కమిటీ సభ్యులు అవ్వారుముసలయ్య, స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ పేర్లి నాని, పి సుబ్బయ్య, పి ఐస్వామి, కె ఆదినారాయణ, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు, పేరి సాంబయ్య, కె బజ్జిబాబు, డి కుమార్‌బాబు, చేనేత నాయకులు డి కృష్ణ, డి కుమార్, జి అశోక్‌బాబు పాల్గొన్నారు.

టెట్, డీఎస్సీ అవగాహన సదస్సుకు విశేష స్పందన

చీరాల : స్థానిక ముంతావారి సెంటర్‌లోని విఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ సెంటర్ నందు బుధవారం టెట్, డిఎస్సీపై నిర్వహించిన అవగాహనా సదస్సును విశేష స్పందన వచ్చిందని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఎన్ కోటేశ్వరరావు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంఎల్‌ఎసి, ప్రముఖ విద్యావేత్త, డిఎస్సీ నిపుణులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడారు.డిఎస్సీలోని ప్రతి సబ్జెక్ట్‌పై విశేషమైన అవగాహన కల్పించి విద్యార్ధులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు.

వైసిపిలో చేరిన చేరిక

చీరాల : పందిళ్లపల్లికి చెందిన చేనేత నాయకులు బీరక సురేంద్ర మదనపల్లిలో జరిగిన వైసిపి చేనేత సభలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో బుధవారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా బీరక సురేంద్ర మాట్లాడుతూ చేనేత రంగ అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.

హెచ్ఐవి బాధితులకు జడ్జి పరామర్శ

పజాశక్తి-మార్టూరు

బల్లికురవ మండలం రామాంజనేయపురం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని ముగ్గురు అనాధ పిల్లలను మార్టూరులోని శ్రీశారదనికేతన్ పబ్లిక్ స్కూల్‌లో విద్యనభ్యశిస్తున్నారు. హెచ్ఐవితో వీరి తల్లిదండ్రులు చనిపోయారు. ఈ ముగ్గురు పిల్లలకు కూడా హెచ్ఐవి ఉంది. వీరికి 8సెంట్లు ఖాళీ స్థలం ఉంది. దీనిని ఆ పిల్లల బాబాయి ఆ స్థలాన్ని విక్రయించాడు. సమాచారం తెలుసుకున్న శారదా నికేతన్ సిబ్బంది సెప్టెంబరులో లోక్ అదాలత్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా న్యాయ సేవా సంస్థ జడ్జీ పి రాజా వెంకటాద్రి పరిశీలించి ఆ స్థలాన్ని ముగ్గురు పిల్లలకు రిజిస్టర్ చేయించారు. తల్లీదండ్రులు లేని అనాధ పిల్లకలు ఆశ్రయం కల్పిస్తున్న పోలినేని చిన్నమ్మాయి ట్రస్టు ఆధ్వర్యంలో శారదానికేతన్ స్కూల్‌ను బుధవారం జడ్జీ రాజావెంకటాద్రి సందర్శించి విద్యార్ధులకు పలు సూచనలు అందజేశారు. వీరి వెంట డిల్లీ నుండి వచ్చిన దూరదర్శన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ భరత్, జిల్లా బాలల సంక్షేమ అధికారి జ్యోతి ప్రియ, బివి సాగర్, ప్రిన్సిపాల్ కోటిలింగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

తరగతికి గదికే పరిమితం కాకూడదు

కారంచేడు : విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడలతో పాటు అన్ని రంగాల్లోను రాణించాలని ఎంఇఒ ఎంవి సత్యనారాయణ అన్నారు.స్థానిక మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన పరిశీలించారు. మండలంలోని యర్రం వారిపాలెం, ఆదిపూడి, కుంకలమర్రు, కేశవ రప్పాడు, కారంచేడు, స్వర్ణ, దగ్గుబాడు మెయిన్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పరుగు, పాటలు, చిత్రలేఖనం, ఖోఖో, కుర్చీలాట వంటి పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలను అభినందించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీల ఛైర్మన్‌లు, కమిటీల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ ఆసుపత్రుల్లోను కార్పోరేట్ స్థాయి వైద్యం'

కారంచేడు : ప్రభుత్వ ఆసుపత్రుల్లోను కార్పోరేటు స్థాయి వైద్యం అందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని స్వర్ణ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కె వాహిలాచౌదరి అన్నారు. మండలంలోని కేశవరప్పాడులో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో ఆమె పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చీరాల ఏరియా వైద్యశాలలో పేద ప్రజలకు అందుబాటులో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మంచి వైద్యం అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో సాధారణంగా వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిహెచ్‌సిల్లో ప్రసవాలు చేస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 67 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం నాగలక్ష్మీ, ఆశాలు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్ చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కె పాపారావు డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ శాఖ డిఇ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. అందుకే ఈనెల 27 నుండి విద్యుత్ కార్మికులు సమ్మెలోకి వెళుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 23వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తుంటే వారి సమస్యలు పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్‌లో జరగబోయే పోరాటాలలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఐక్యవేదిక నాయకులు యం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఐక్యవేదిక నాయకులు డి శ్రీనివాసులు, చంద్ర, త్రివేణి, సిహెచ్ కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు


బ్రేక్ ఇన్‌స్పెక్టర్ పేరుతో దోపిడీ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

జాతీయ రహదారిపై బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌ని అంటూ ఆటోలోని వ్యక్తులను బెదిరించి నగదు దోచుకున్న ఘటన మార్టూరు ప్రాంతంలో బుధవారం జరిగింది. ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... యద్దనపూడి మండలం, గన్నవరానికి చెందిన దేవరకొండ నాగేశ్వరరావు తన సొంత ఆటోలో ఇతర ప్రాంతాలలో పట్టల వ్యాపారం నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలో మార్టూరు సమీపంలో పట్టలు దించుకుంటుండగా కారులో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు అక్కడికి వచ్చారు. ఒంగోలు ఆర్టీవో ఆఫీసు బ్రేక్ ఇన్స్‌పెక్టర్ నంటూ అతని వద్ద బలవంతంగా రూ.వెయ్యి తీసుకొని వెళ్లిపోయారు. నకిలీ బ్రేక్ ఇన్స్‌పెక్టర్ అని గుర్తించిన నాగేశ్వర రావు మోసపోయామని తెలుసుకొని మార్టూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



మృతిచెందిన సన్ను

మద్యం తాగొద్దని భార్య మందలించినందుకు ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని జంగమహేశ్వర పురం క్రషర్ క్వారీలలో బుధవారం వెలుగుచూసింది. ఎస్ఐ నాగ మల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సన్ను(37) స్థానిక క్వారీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యం తాగొద్దని భార్య మందలించడంతో ఆత్మహత్య చేసు కున్నాడు. ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి-అద్దంకి

అతివేగంతో ప్రయాణిస్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా కొట్టిన ఘటన బుధవారం మండలంలోని తిమ్మాయ పాలెం సమీపంలో జరిగింది. మండలంలోని శంకవరప్పాడు నుండి వరిగడ్డిని కొనుగోలు చేసి తాళ్లూరు మండలం చంద్రగిరికి వెళ్తున్న వరిగడ్డి ట్రక్కు అదుపుతప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ పైన కూర్చున్న వ్యక్తులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే గ్రామస్తులు ట్రాక్టర్ ట్రక్కును సరిచేశారు.

సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడల అభివృద్ధి

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు
- 26 నుండి దళితవాడల సందర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ దళితుల అభ్యున్నతికి పాటుపడుతోందని, సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడలు అభివృద్ధి చెందుతున్నాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు తెలిపారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఆశయం - చంద్రబాబు ఆచరణ నినాదంతో ఈ నెల 26 నుండి ఏప్రిల్ 20 వరకు 82 రోజుల



మాట్లాడుతున్న జూపూడి

పాటు దళితవాడలలో పర్యటించి అక్కడ నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రజా రాజధాని అమరావతిలో రూ.100 కోట్లతో అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలు పోటీ పరీక్షలకు సిద్ధమవటానికి ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ అష్టా సెంటర్ త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మూరి రవిచంద్ర, టిడిపి ఎస్‌సి సెల్ మాజీ అధ్యక్షులు డి.సుందరయ్య, మద్దులూరి జయరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో 15,633 రేషన్‌కార్డులు పంపిణీ

డిఎస్‌ఒ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల రెండు నుండి జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో జిల్లాలో అర్హులైన 15,633 మందికి కొత్తగా తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో కార్డు కలిగి ఉండి కార్డులోని సభ్యులను వేరు చేసి, మరో కార్డు పొందాలనుకునేవారు మీ-సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని తహశీల్దార్లందరూ కార్డుదారులందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు ఎటువంటి కార్డు లేని అర్హులైనవారు జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి నోడల్ అధికారిని సంప్రదించి, దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల నుండి అన్ని పాత రేషన్‌కార్డు దారులకు అరకిలో పంచదార రూ.10కి పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో కొత్త రేషన్‌కార్డులు పొందిన కార్డుదారులు పాత కార్డుదారులతో పాటు ఈ నెల 1 నుండి 15 వరకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పొందవచ్చన్నారు. కొత్తగా కార్డులు పొందిన లబ్ధిదారులు నిత్యావసర సరుకులను ఫిబ్రవరి నుండి పొందాలన్నారు. జిల్లాలోని తహశీల్దార్లందరూ ఇప్పటి వరకు ఎటువంటి కార్డు లేని చెంచు, యానాది, ట్రాన్స్‌జెండర్ కుటుంబాల వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని చౌకధరల దుకాణదారులందరూ వారి షాపులను తెరిచి, కార్డుదారులకు అందుబాటులో ఉండి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చంద్రన్న సంక్రాంతి కానుకలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారుల నియామకం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో జరుగుతున్న ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పర్యవేక్షించటానికి ప్రభుత్వం సీనియర్ ఐఎఎస్ అధికారులను ప్రత్యేక అధికారులను నియమించింది. జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఈ నెల రెండు నుండి 11 వరకు జరిగే జన్మభూమి కార్యక్రమాలలో వీరు పాల్గొననున్నారు. ప్రత్యేక అధికారులు ఆయా నియోజకవర్గాలలో పర్యటించి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను పరిశీలిస్తారు. ఇందుకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి అందజేయనున్నారు. యర్రగొండ పాలెం నియోజకవర్గానికి ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజినీర్ ఎస్‌కె అబ్దుల్ జబ్బార్, దర్శికి అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఎకె.ఝా, పర్చూరుకు ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమశాఖ ఎండి కెఆర్‌బిహెచ్ఎన్.చక్రవర్తి, అద్దంకికి పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్, చీరాలకు ఎపి స్టేట్ బయో డైవర్సిటీ ఎంఎస్ ఆర్‌కె.సుమన్, సంతనూతలపాడుకు ఐఎఫ్ఎస్ ఎలక్ట్రానికల్ డెవరబుల్ సర్వీసెస్ డైరెక్టర్ బి.సుందర్, ఒంగోలుకు సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. విజయ మోహన్, కందుకూరుకు ఎపిఆర్ఇఐఎస్ కార్యదర్శి ఎం.నాగభూషణ శర్మ, కొండపికి అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ అనిల్‌కుమార్ మౌర్య, మార్కాపురానికి పౌర సరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జి.రవిబాబు, గిద్దలూరుకు గిరిజన సంస్కృతి, పరిశోధన శిక్షణా సంస్థ సంయుక్త సంచాలకులు ఎం.రాణి, కనిగిరికి ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ కార్యదర్శి కల్నల్ వి.రాములు నియమితులయ్యారు.

రాష్ట్రంలో అవినీతి పాలన

- ఇచ్చిన హామీలనే పదేపదే ఇస్తున్న చంద్రబాబు
- పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారు..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన, అవినీతి పాలన సాగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. చంద్రబాబు ఏ జిల్లాకు వెళ్లినా ఇచ్చిన హామీలనే పదేపదే చెబుతున్నారని విమర్శించారు. ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు గతంలో చెప్పిన మాటలే మరలా చెప్పారని పేర్కొన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను గతంలో సంవత్సరానికి పూర్తిచేస్తామని చెప్పారని, మరలా ప్రస్తుతం అదే పునరుద్ఘాటించారని దుయ్యబట్టారు. వెలుగొండ ప్రాజెక్ట్‌పై తాము చంద్రబాబును కలిసిన సందర్భంలో సత్వరమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆదేశాలు, హామీలు ఇవ్వడమే గానీ ఆచరణలో ముందుకు పోవడం లేదని దుయ్యబట్టారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్



మాట్లాడుతున్న రామకృష్ణ

అన్నారని, నేటికీ అక్కడ ఏమీ జరగలేదని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో రూ.16 లక్షల కోట్లకు సంబంధించి పెట్టుబడులకు యంఓయు కుదుర్చుకున్నామని చెబుతున్నారని, నేటికీ రాష్ట్రంలో ఎక్కడా ప్రాజెక్ట్ స్థాపించిన దాఖలాలు లేవన్నారు. పెట్టుబడుల కోసం విదేశాలలో తిరుగుతున్న చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడ ఏ ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారో, చెప్పాలని డిమాండ్ చేశారు. దారినపోయే దానయ్యలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని విమర్శించారు. హోంమంత్రి మాటనే పోలీసులు ఖాతరు చేయడం లేదన్నారు. మూడున్నర సంవత్సరాలలో టిడిపి ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో కడపలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలో సమస్యలపై మహోద్యమానికి రూపకల్పన చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఆర్.వెంకయ్య, జిల్లా నాయకులు పివిఆర్.చౌదరి, ఆర్.వెంకట్రావు, నగర కార్యదర్శి యు.ప్రకాశరావు పాల్గొన్నారు.

యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మృతిచెందిన కాశిభీమారెడ్డి

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రామచంద్రకోటలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన వెన్నా వెంక టేశ్వర్లు, లక్ష్మీదేవి కుమారుడు వెన్నా కాశి భీమా రెడ్డి(23) తన రెండు ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని పంటల సాగు చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల నుండి దిగుబడి రాకపోవడంతో అప్పులబాధ తాళ లేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ జె.రామకోటయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.



నియామక పత్రం అందజేస్తున్న జేసీ నాగలక్ష్మి

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎపిపిఎస్‌సి జనరల్ రిక్రూట్‌మెంట్‌లో ఎంపికైన 20 మంది అభ్యర్థులకు సంయుక్త కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. స్థానిక జెసి ఛాంబర్‌లో బుధవారం ప్రభుత్వ ఉప సర్వేయర్లుగా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి అభినందించారు. నియామక పత్రాలు పొందిన వారిలో తమ్మిశెట్టి రాజు, అల్లం రంగస్వామి, దండు బ్రహ్మం, దగ్గుల బ్రహ్మానందరెడ్డి, బొగ్గు నాగేశ్వరరావు, పునుగోటి గోపిరెడ్డి, గోరంట్ల వినోద్‌కుమార, సజ్జా లోకేష్, నాసిక సాయికుమార్, గడ్డం సైదారావు, లింగంగుంట విష్ణు వర్ధన్, కోట దర్శన్, పట్లవీటి మహ్మద్ షఫీ, యాసం శ్రీవాణి, మల్లెల రాజేష్, దమతోటి సుధీర్‌బాబు, షేక్ కాజ ఫయాజ్, కనపర్తి స్నేహ, మాధవి, వడితే రాములు నాయక్ ఉన్నారు. కార్యక్రమంలో సర్వే, భూమి రికార్డుల శాఖ సహాయ సంచాలకులు బి.సురేంద్ర పాల్గొన్నారు.

విలేజి మాల్స్ వద్దని ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

చంద్రన్న విలేజి మాల్స్‌ను పెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ న్యూ ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో న్యూ ప్రజా ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కెపి.సంజయ్, నాయకులు కె తిరుమల, సునీల్, విజయ్, అజయ్ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

కారు, లారీ ఢీకొనడంతో ఐదుగురికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని తోకపల్లి సమీపంలో 565వ జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి జరిగింది. టిఎస్12యుఎ 8621 నెంబర్ గల కారులో డ్రైవర్‌తో పాటు మరో నలుగురు హైదరాబాద్ నుండి స్వగ్రామమైన నెల్లూరు వెళ్తున్నారు. కారును లారీ ఢీకొనడంతో కారు డ్రైవర్ మహ్మద్, మజారే, ఉలీషాబేగం, అమీషబేగం, షాజయాకు తీవ్ర గాయాలయ్యాయి.

మోటార్ రీవైండింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణా సంస్థ(రూడ్‌సెట్) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఎలక్ట్రికల్ మోటార్ రీవైండింగ్, పంపుసెట్ రిపేర్స్‌లో ఈ నెల ఐదు నుండి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ డివి.వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న యువకులు వారి బయోడేటాను డైరెక్టర్, రూడ్‌సెట్ సంస్థ, టిటిడిసి కాంపౌండ్, భాగ్యనగర్ 4వ లైన్ 11వ అడ్డరోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా చిరునామాకు ఈ నెల 4 లోపు పంపాలన్నారు. 9666023985 నెంబర్‌కి ఫోన్ చేసి, పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు.

పలు డివిజన్లలో జన్మభూమి - మాఊరు



రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని 6, 7, 8, 9, 10 డివిజన్లలో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఆరు, ఏడు, ఎనిమిది డివిజన్‌లలో జరిగిన సభల్లో ఎమ్మెల్యే జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఫించన్లు, బ్యాంకు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నగరంలో అర్హులందరికీ ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఇంజినీర్ డి.సుందరామిరెడ్డి, టిడిపి నాయకులు దాచర్ల రమణయ్య, నాగేశ్వరరావు, పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి జరిగే డివిజన్లు

జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నగరంలోని 11, 12, 13, 14, 15 డివిజన్లలో గురువారం జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సభలు నిర్వహించనున్నారు.

ఒంగోలు క్రైం : మండలంలోని చేజర్ల గ్రామంలో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చిరంజీవి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. చంద్రన్న బీమా బాండ్లను లబ్ధిదారులకు అందజేశారు. వ్యవసాయాధికారి వేణు గోపాల్, పంచాయతీ రాజ్ ఎఇ శివప్రసాద్, వెలుగు ఎపిఎం విజయ, ఆర్ఐ శ్రీకాంత్, విఆర్ఒ నాంచార్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కానుకలు అందజేస్తున్న తహశీల్దార్

సమస్యల పరిష్కారం కోసం ప్రజాసంఘాల వినతి

ఒంగోలుటౌన్ : స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6వ డివిజన్ నుండి పదో డివిజన్ వరకు జరిగిన జన్మభూమి సభలలో అధికారులకు ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సభలలో సిఐటియు నగర అధ్యక్షులు శ్రీనివాసులు, కెవిపిఎస్ నగర కార్యదర్శి అత్తంటి శ్రీనివాసరావు మాట్లాడారు. దారావారికుంటకు పట్టాలు ఇవ్వాలని, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.మోహనరావు, కె.శ్రీనివాసరావు, బాలకృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు ఉబ్బా శ్రీను, ఐద్వా నాయకులు భవాని, ప్రేమలత, సిహెచ్ వెంకటేశ్వరమ్మ, కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, కోటయ్య ఉన్నారు.

2 నెలలు పాటు హ్యాపీ హోమ్‌లోన్ క్యాంపెయిన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు(ఎపిజిబి) ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి ఫిబ్రవరి 28 వరకు రెండు నెలల పాటు హ్యాపీ హోంలోన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ సివి ప్రతాప్ రెడ్డి తెలిపారు. స్థానిక రీజనల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆర్ఎం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ప్రాసెసింగ్ ఛార్జీలు లేకుండా రూ.50 వేలు పైన రుణం తీసుకున్న వారికి 8.45 శాతం వడ్డీతో గృహ నిర్మాణాలు అందిస్తామని అన్నారు. హ్యాపీ హోంలోన్ క్యాంపెయిన్‌ను జిల్లాలోని ప్రజలు, ఖాతాదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో సీనియర్ మేనేజర్లు రమేష్‌బాబు, దావూరియ్య, బ్రాంచి మేనేజర్లు మురళీకృష్ణ, సుబ్బరావు, మాల్యాద్రి, మనోహర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు ఉచిత అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

డిఎస్‌సి సిలబస్ ప్రిపరేషన్‌పై ఈనెల 4న డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక కాపు కల్యాణ మండపంలో ఉదయం పదిగంటలకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెఎఫ్ బాబు, పి.కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో ప్రముఖ విద్యావేత్త కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారన్నారు.

5, 6 తేదీల్లో ఎమ్మెల్సీ పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, శాసనమండలి సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 5, 6 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని కార్యాలయ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న ఉదయం 10.30 గంటలకు ఒంగోలు నియోజకవర్గంలో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 6.15 గంటలకు తాతా లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సాహితి త్రిధామం కార్యక్రమానికి హాజరవుతారన్నారు. 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు కొండపి నియోజకవర్గంలో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. అనంతరం తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక లాయర్‌పేటలోని విశ్వసేవిక ట్రస్టులోని వృద్ధులకు ముండ్లమూరు మండలం టిడిపి నాయకులు కొర్రెపాటి శ్రీనివాసరావు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. విశ్వసేవిక ట్రస్టులోని వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తామని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

ఉత్తమ ఫలితాలు సాధించాలంటే విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ అవసరమని ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకబాబు అన్నారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థులకు దాత పొందూరు వెంకారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్స్ అందజేశారు. అదేవిధంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కోడూరి హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ అరెస్టు దుర్మార్గం


ఆయనను వెంటనే విడుదల చేయాలి
ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి వర్గీకరణ బిల్లును శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టాలని కోరుతూ ఉపవాస దీక్షలు చేస్తున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం దుర్మార్గమని, ఆయనను వెంటనే విడుదల చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక ఎంసిఎ భవనంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అప్పట్లో ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అన్ని నిరసన కార్యక్రమాలకు మంద కృష్ణమాదిగ మద్దతు తెలియజేశారన్నారు. ఎస్‌సి వర్గీకరణ బిల్లును



శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టాలని కోరుతూ ఉపవాస దీక్షలు చేస్తున్న కృష్ణమాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. మంద కృష్ణమాదిగపై తెలంగాణ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, జైలుకి పంపడం అన్యాయమన్నారు. ఆయనను బేషరుతుగా విడుదల చేయకపోతే తెలంగాణలో జరిగే పరిణామాలకు సిఎం కెసిఆర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎస్‌సి వర్గీకరణ చేసి పెద్ద మాదిగను అవుతానని, చెప్పులు కుట్టి, డప్పులు కొట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ హామీని విస్మరించారన్నారు. ఇకనైనా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఎస్‌సి వర్గీకరణ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. లేకపోతే వర్గీకరణ సాధించే వరకు శాంతియుత మార్గంలో నిరసన తెలియజేస్తామన్నారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి నరసింహారావు మాదిగ, రాష్ట్ర నాయకులు మస్తాన్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి తొరటి ఆనంద్ మాదిగ, నగర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, క్రిస్టాఫర్, చిరంజీవి, జయరాజు, విల్సన్ పాల్గొన్నారు.



గొరంట్ల - 1	-	ఒక్కక్షణం
గొరంట్ల - 2	-	మళ్లీరావా, ప్రాజెక్ట్ జడ్
గొరంట్ల - 3	-	టైగర్ జిందా హై, ఎంసిఎ
గొరంట్ల - 4	-	జుమాంధి
రత్నమహల్	-	ఒక్కక్షణం
గోపి	-	ఎంసిఎ
తులసీరాం	-	పాజెక్ట్ జడ్
సత్యం	-	హలో
జయరాం	-	రాజా ది గ్రేట్
సాయిసరోజ్	-	టు కంట్రీస్

సంఘమిత్రలో శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

రిజన్ టోటల్ నీ రీప్లెస్‌మెంట్‌ని జిల్లా మొట్టమొదటిసారిగా సంఘమిత్రలో దిగ్విజయంగా నిర్వహించామని డాక్టర్ అమర్ నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంఘమిత్రా హస్పటల్‌లో బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్బాయమ్మ అనే మహిళ గతంలో తిరుపతిలోని అస్పత్రిలో తన రెండు మోకాళ్ళను మార్పిడి చేయించుకుందన్నారు. విపరీతమైన నొప్పులతో ఆమె రెండు రోజుల క్రితం సంఘమిత్రలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు మళ్లీ ఆపరేషన్ చేయాలని సూచించారు. సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా శస్త్ర చికిత్స చేశామన్నారు. ఆమె నొప్పుల నుండి ఉపశమనం పొందినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలో ఆర్థోపెడిక్ డాక్టర్ల బృందం వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రరెడ్డి ఉన్నారు. వారిని ఆసుపత్రి ఎమ్‌డీ అభినందించారు.

డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ముద్రించిన 2018 నూతనసంవత్సర క్యాలెండర్‌ను బాలాజినగర్‌లోని వృద్ధాశ్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఫౌండేషన్ చైర్మన్ శివ, నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆవిష్కరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కెఎఫ్ బాబు, నాయకులు ఎస్‌కె.హరికృష్ణ, బిబి శ్రీనివాసులు, టి.దాసు, ఐద్వా నగర అధ్యక్షురాలు ఎ.సీతామాలక్ష్మి, సీనియర్ జర్నలిస్టు కావూరి సుబ్బారావు ఉన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



టమోట	10	మునక్కాయలు	120
వంకాయలు	20- 24	బంగాళాదుంప	16
దోసకాయలు	18	బీట్‌రూట్	30
బెండకాయలు	32	పొట్లకాయ	24
దొండకాయలు	15	పెద్దచిక్కుడు	38
కాకర	25 - 34	గోరుచిక్కుడు	24
బీరకాయలు	30	చామదుంప	34
క్యాబేజీ	20	క్యారెట్	48
బీన్స్	34	సొరకాయ	16
పచ్చిమిర్చి	22	అరటికాయ	6



అవార్డు అందుకుంటున్న వరలక్ష్మమ్మ

వరలక్ష్మమ్మకు 'పూలే' అవార్డు

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వ హిస్తున్న దోర్నాల వరలక్ష్మమ్మ జ్యోతిబాయి పూలే అవార్డుకు ఎంపికైంది. విశాఖపట్నంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే జైలుకే : ఎంపిపి

ప్రజాశక్తి -కొనకనమిట్ల

మండలంలో అవినీతికి హద్దు పద్దు లేకుండా పోయిందని, అవినీతికి పాల్పడిన అధికారులు జైలుకు వెళ్లక తప్పదని ఎంపిపి ఉడుముల రాం నారాయణరెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని శిద్దవరం, గరిమెనపెంట, చింత గుంట్ల, వద్దిమడుగు గ్రామాల్లో జన్మభూమి-మావూరు గ్రామసభలు బుధవారం నిర్వహించారు. శిద్దవరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపిపి మాట్లా డుతూ స్వచ్ఛ భారత్ పథకం అవినీతి మయంగా మారిందన్నారు. అధికారులు నాణ్యతా ప్రమాణాల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. రాజ్యాంగ బద్దంగా గెలిచినవారికంటే ,జన్మభూమి కమిటీలవారికే అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఫలితంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. జట్‌పిటిసి మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ శిద్దవరం ఎఎపాలెం కాలనీ వాసులు రహదారి సమస్యతో అయిదు నెలలుగా రెవెన్యూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే అధికారులు నిమ్మకునీరెత్తినటుగా వ్యవహరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎదుబాటి వెంకట లక్ష్మీనారాయణ, తహశీల్దారు జ్వాలా నరసింహం, ఎంపిడిఒ హనుమంతరావు, హౌసింగ్ డిఇ లక్ష్మీ నారాయణ, నోడల్ అధికారులు ఎస్‌కె. డాంగేషరీఫ్, యలమందారెడ్డి, ఎఒ కాశీవిశ్వనాథ్, వైద్యాధికారులు డాక్టర్ బాలయ్య, డాక్టర్ రమేష్‌కుమార్,పశువైద్యాధికారులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ కృష్ణవేణి, ఎఇలు శ్రీనివాసరావు, నాగూరు షరీఫ్, శ్రీకాంత్, ఎపిఎం సుధాకర్‌రావు, ఎపిఒ రవిబాబు, విఆర్ఒలు, కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా బాండ్లు అందజేస్తున్న ఎంపిపి

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మార్కాపురం

కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆడిటర్ తోట సత్యన ారాయణ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.పి.రామయ్య, ఆడిటర్ తోట సత్యనారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, సిపిఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, డాక్టర్ కె.వంశీకృష్ణ, డాక్టర్ ఎన్.వి.బి. ఎల్.కిరణ్‌కుమార్, కాపు టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బి.పాండురంగ విఠల్, ఇంటి వినోద్ కుమార్, కోశాధికారి పి.మల్లికార్జున, గౌరవాధ్యక్షులు శిరిగిరి వేణు, ఉపాధ్యక్షులు బండి రాజారమేష్, బి.బాలగురవయ్య, ఎ. శ్రీనివాసులు, బి.ఎస్. రంగనాధ్, ఎం. వెంకటేశ్వర్లు, ఎ.శివకృష్ణ, ఎన్. అమరేశ్వర్, ఎవి.సుబ్బయ్య, మార్కాపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్‌వి.రమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జంకె ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పొదిలిటౌన్

స్థానిక షిరిడిసాయిబాబా దేవాలయాన్ని మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో జడ్‌పిటిసి సాయిరాజేశ్వరరావు, ఎంపిపి నరసింహరావు, గుజ్జుల సంజీవరెడ్డి, ఎంపిటిసి నారాయణరెడ్డి, ఆలయ అధ్యక్షులు కలువ సత్యం, కాశీ తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్‌కు అభినందనలు

ప్రజాశక్తి- పొదిలిటౌన్

ఆర్‌టిసి బస్సులో ఓ ప్రయాణికుడు పొగొట్టుకున్న డబ్బు బ్యాగ్‌ను బాధితుడికి అందజేసి ఆర్‌టిసి డ్రైవర్ తన నిజాయతీని చాటుకున్నాడు. ఈ ఘటన పొదిలి డిపోలో బుధవారం చోటు చేసుకుంది. పొదిలి బిహెచ్ఇఎల్ సూపర్‌లగ్జరి బస్సులో కుందూరు వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి తన బ్యాగ్ మరిచి పోయాడు. బ్యాగ్‌ను గమనించిన డ్రైవర్ రామారావు ఆ బ్యాగ్‌ను డిపో మేనేజర్‌కు అప్పగించారు. బ్యాగులో రూ.10వేల నగదు, విలువలైన డ్యాంకుమెంట్లు ఉన్నాయి. బ్యాగులోని డ్యాంకుమెట్లు ఆధారంగా బాధితుడికి సమాచారం అందజేశారు. దీంతో బాధితుడు పొదిలి డిపోకి వచ్చిన తమ బ్యాగును తీసుకున్నారు. ఈ సందర్భంగా బస్సు డ్రైవర్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరి, ఎస్‌హెచ్.కొండయ్య, ఎన్‌ఎంయు.నాయకులు ఎస్‌కెఎం గౌష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని

27 నుంచి నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ వయసు, విద్యార్హతతో నిమిత్తం లేకుండా క్రమబద్ధీకరించాలని ఎపి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంట్రాక్ట్ కార్మికులు స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ. 20 లక్షలపరిహారం, ఇంటోఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. మీటరు రీడర్లు, బిల్ కలెక్టర్లకు పీస్ రేటు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అందులో భాగంగా ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు వెల్లడించారు. సమ్మె నోటీసును ఆ శాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ అధ్యక్షుడు డికెఎం.రఫి, ఐక్య వేదిక డివిజన్ నాయకులు షేక్ పెద్దబాషా, పోతిరెడ్డి వెంకట రంగారెడ్డి, టివి.సుబ్బారావు, ఎం.శ్రీనివాసరావు, కెవి.రమణ, మహ్మద్‌అలి, షేక్ పెద్దబాష, బొప్పరాజు వెంకటనరసింహారావు, బంగారు రాములు, అబ్దుల్ కలాం, బండి చాముండేశ్వరరెడ్డి, అనుమల రవికుమార్, యేరువ రమణారెడ్డి, ఫణికుమార్, శ్యామ్, చాగంటి సుబ్బారెడ్డి, సుదర్శన్, రంజిత్, తిరుపతిరెడ్డి, హిదయతుల్లా, రాజయ్య, మల్లి పాల్గొన్నారు.



ధర్నాలో విద్యుత్ కార్మికులు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి-పొదిలిటౌన్

ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. స్థానిక పిబిడిఎ కేంద్రంలో ఎస్ఎస్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన మంత్రి కౌసల్ వికాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందితే కుంటుంబంగా అభివృద్ధి చెందు తుందన్నారు. ఇలాంటి మేళాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన వారికి టీషర్టులు, డైరీ, ఐడికార్డు, బ్యాగ్‌లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె. నర ిసింహరావు, జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు , వైసిపి జిల్లా కార్యదర్శి వాకా వెంకటరెడ్డి, దోర్నాల చిన్న నారాయణ, గుజ్జుల సంజీవరెడ్డి, రాజశేఖర్, ఆదాము, కలువా సత్యం, సామిరాజా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జంకె

'సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి'

యర్రగొండపాలెం : సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేమని యర్రగొండపాలెం నియోజక వర్గ బిఎస్‌సి ఇన్‌ఛార్జి రాచీటి ప్రసాద్ అన్నారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిత్య డిఇడి, బిఇడి కళాశాలలో పూలే చిత్రపటానికి కళాశాల చైర్మన్ సూరె వెంకట రమేష్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గురవయ్య, బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గజ్జా వెంకటేశ్వర్లు గౌడ్, ఆదిత్య డిఇడి, బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ శేషారెడ్డి, మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, రామారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షురాలు ఎంవి. హేమలత, ఎంఇఒ ఆంజ నేయులు, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఓ వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.శ్యాంరాజు, ప్రధానోపాధ్యాయురాలు ఇందిర ప్రసాద్, నలంద స్కూల్ కరస్పాండెంట్ పద్మజ, యుటిఎఫ్ మహిళా కార్యదర్శి టి.సుజాత, స్వరూప, జ్యోష్న, మీరాబి, సౌమ్య, సోనిబాయి, సరస్వతి, పద్మావతి దేవి, లలిత, సుకుమారి, రవి, ఆవులయ్య, రంగనాయకులు, సుబ్బారావు, బాబుల్ నాయక్, జేమ్స్‌పాల్, మస్తాన్‌రావు, కృష్ణారావు పాల్గొన్నారు.

కొమరోలు : నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్‌సి,ఎస్‌టి వెల్ఫేర్ ఆర్గనైజేషన్ మండల కన్వీనర్ బుక్కా రమేష్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర ంమంలో మహిళా కన్వీనర్ ఎలిజబెత్‌రాణి, యూత్ కో ఆర్డినేటర్ షామేల్‌రాజు, .బేబి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : స్థానిక ఎంఇఒ కార్యాలయంలో యుటిఎఫ్‌శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్ర ంమానికి సుధా కుమారి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ నాయక్, సర్పంచి తత్తారి మరియమ్మ , యుటిఎఫ్ మండల అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి వర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు షరీఫ్, రామ కృష్ణానాయక్, వెంకటేశ్వరరెడ్డి, లావన్య, సౌజన్య, బషిరున్, సుప్రజ, రేష్మా, .శ్రీదేవి, జె.ఏసురత్నం, .సుధారాణి పాల్గొన్నారు.

కంభం : సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆలిండియా కాపు ఫెడరేషన్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బివి.రంగారావు, కాపు ఫెడరేషన్ ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షులు పులి భాస్కర్‌రావు, కార్యదర్శి గోపిశెట్టి శ్రీనివాసులు, ఆ సంఘ నాయకులు డి.నాగేంద్రుడు, క్రిష్ణమోహన్, నంద్యాల మనోహర్, పార్శ శంకర్, తురిమిళ్ళ సర్పంచి నారిశెట్టి వీరమ్మ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు ఓబయ్య, నీటి సంఘట అధ్యక్షులు శ్రీపతి, బాలకోటయ్య, వినియో గదారుల సంఘం అధ్యక్షుడు నరసింహారావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో సావిత్రిభాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా నాయకులు పానుగంటి సతీష్, శేఖర్, రాజు పాల్గొన్నారు.



పెద్దదోర్నాలలో పూలే చిత్రపటానికి నివాళి

ఆపద సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై

విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-మార్కాపురం

ఎవరైనా ఆకస్మికంగా ఆరోగ్య పరంగా ఆపదలో చిక్కుకుంటే వెంటనే ప్రాథమిక చర్యలు చేపడితే ప్రాణాలు కాపాడ వచ్చునని డాక్టర్ చంద్ర రాధికా రాణి అన్నారు. నాన్ ఇండియన్ రెసిడెంట్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదప, కొన ఊపిరి, గుండెపోటుకు గురైన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిముక్కల అనుపమ, డాక్టర్ ప్రశాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తొలుత అకస్మాత్తుగా పడిపోయిన వ్యక్తి ఏ కారణం చేత ఆపదలో ఉన్నాడో గుర్తించాలన్నారు. వెనువెంటనే ఆపదకు గురైన వ్యక్తి స్పృహలో ఉన్నారా... శ్వాస తీసు కుంటున్నారా... లేదా అనేది విషయాన్ని ఐదు నుంచి పది సెక్షన్‌ల లోపే తెలుసు కోవాలన్నారు. ఆ తరువాత అంబు లెన్స్‌కు లేదా దగ్గరలో ఉన్న వైద్యులకు సమాచారం అందిం చాలన్నారు. ప్రధానంగా మెదడుకు రక్త ప్రసరణ ఆగిపోకుండా జాగ్రత్తలు తీసు ోవాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తి 3-8 నిముషాల మధ్యలో మెదడుకు రక్త ప్రసరణ నిలిచిపోయే ప్రమాదం ఉంటుం దన్నారు. మెదడులో రక్త ప్రసరణ నిలిచి ందంటే.. బ్రెయిన్ డెడ్ అవుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు కె.శర్వాణి, విద్యార్థి నులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

రాఘవయ్య అభినందనీయుడు

ప్రజాశక్తి - మద్దిపాడు

గ్రామాభివృద్ధికి స్థలం దానం చేసిన మాజీ సర్పంచి ఆరి రాఘవయ్య అభినందనీయుడని స్థానిక సర్పంచి యు.నాగేశ్వరరావు, కొనియాడు. గ్రాంథలయ శాఖ ఆవరణలో గ్రంథపాలకుడు జి.సాంసా అధ్యక్షతన రాఘవయ్య 23వ వర్థంతి జరిగింది. మద్దిపాడు అభివృద్ధికి, కళశాల, ప్రభుత్త కార్యాలయాల ఏర్పాటుకు స్థలం దానం చేశారని వారు కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి బి.సురేంద్రబాబు, ఉప సర్పంచి నరసింహారావు, కడియాల రామ్మోహనరావు, గంటా కోటేశ్వరరావు, శివ పాల్గొన్నారు.

5 నుండి సంక్రాంతి పోటీలు

ప్రజాశక్తి-చీమకుర్తి

సంక్రాంతి పండుగ సందర్భంగా కె.అగ్రహారం వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో 5 నుండి వివిధ ఆటలపోటీలు నిర్వహిస్తున్నామని, వాటిని జయప్రదం చేయాలని కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శిద్దా వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శిద్దా సూర్యకుమారి పేర్కొన్నారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తేదీ నుండి 11 వరకు క్రికెట్ పోటీలు, 8 నుంచి 11 వరకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. 10న తాడులాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొలనుకునే వారు 5వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 9676764815, 9985611285 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక గిరిజాకుమారి రేషన్‌షాపులో బుధవారం రాత్రి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లిడారు. సర్పంచి అంకారావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా నాయకురాలు మన్నం రంగనాయకమ్మ పాన్నారు.



కానుకలు అందజేస్తున్న సర్పంచి

రూ.11వేల కోట్లతో మున్సిపాలిటీల అభివృద్ధి

పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ చీమకుర్తి అభివృద్ధికి హామీలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రంలో మున్సిపాలిటీలలో రూ.11 వేల కోట్ల ప్రతిపాదనలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. స్థానిక బోర్డ్ స్కూల్ ఆవరణలో 3, 4 వార్డులకు సంబంధించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. సభకు మున్సిపల్ చైర్మన్ కౌత్రపు రాఘవరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీలలో 6,81,000 ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. 40 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. 250 జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేశామన్నారు. 2018 చివరి నాటికి అన్ని మున్సిపాలిటీలలో మంచినీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వియోగం చేసుకోవాలని కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. గత జన్మభూమిలో వచ్చిన ఎన్ని అర్జీలు పరిష్కారమయ్యాయో ప్రకటిస్తే బావుంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ ఎఇ రామ్మోహనరావు, మున్సిపల్ ఆర్‌జెడి శ్రీనివాసరావు, సివిల్ సప్లయి డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు, మద్దిపాడు ఎఎంసి చైర్మన్ పమిడి వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కె.గంగాధరరావు పాల్గొన్నారు.

చీమకుర్తికి వరాల జల్లు : జన్మభూమి-మాఊరు సభలో రాష్ట్ర పురపాలకమంత్రి పి.నారాయణ చీమకుర్తికి వరాలు కురిపించారు. నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. రూ.82 కోట్లతో మున్సిపాటిలీ పరిధిలో మంచినీటి పథకాన్ని ఆమోదిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ళ స్థలాలు లేని వారికి భూములు కొనుగోలు చేయడానికి రూ.2 కోట్ల నిధులు టికో ద్వారా విడుదల చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. స్థానిక ఎస్‌సి శ్మశానవాటికి అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీకి ఎఇని కేటాయిస్తున్నట్లు చెప్పారు. 2018 చివరి నాటికి చీమకుర్తిలో మంచినీటి సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. జన్మభూమి సందర్భంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

నాగులుప్పలపాడు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను పార్టీలకతీతంగా అందరికీ అందజేయాలని జిల్లాపరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు తెలిపారు. మండలంలో నిడమనూరు గ్రామంలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న పత్రాలు అందజేశారు. అదేవిధంగా కొత్తకోట, తక్కెలపాడు గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యాక్రమం జరిగింది. కార్యక్రమాల్లో ఎంపిపి వీరయ్యచౌదరి, ఆయా గ్రామాల సర్పంచులు తహశీల్దార్ జి.సుజాత, ఎంపిడిఒ కవితా చౌదరి, ఇఒఆర్‌డి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు : స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. పేర్నమిట్ట జన్మభూమి కమిటీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నోడల్ అధికారి సుదాకర్ మాట్లాడుతూ హెల్త్‌ప్రొఫైల్, ఎన్‌టిఆర్ వైద్యసేవలు వంటి అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో 41వ డివిజన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, బండారు పద్మ, అధికారులు పాల్గొన్నారు.

మండలంలోని గుర్వారెడ్డిపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు తన్నీరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తహశీల్దార్ నీలకం తేశ్వరరావు నగదు బహుమతి అంజేశారు. కార్యక్రమంలో ఎంపిపి మాదాల అనిత, జన్మభూమి కమిటీ నాయకులు మాదాల రమేష్, అధికారులు పాల్గొన్నారు.

మద్దిపాడు : మండలంలోని దొడ్డవరం, మల్లవరం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి నారా విజయలక్ష్మి, జెడ్‌పిటిసి ఎం.చిన్నవిరాంజమ్మ, ఎంపిటిసి ఉన్నం ప్రసీదా, ఎంపిడిఒ సిహెచ్ కృష్ణ, ఆర్ఐ సుజాత, సర్వేయర్ వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.జయంతిబాబు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తపట్నం : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఇఒపిఆర్ పి. అజిత కోరారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆలూరు, గాదెపాలెం గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. తహశీల్దారు ఎస్.సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ నాగేశ్వరావు, ఎఇ సూర్యభగవాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జొన్నలగడ్డ కాలేషా, పంచాయతీ రాజ్ ఎఇ కె. శివరామకృష్ణ పాల్గొన్నారు.



బీమా పత్రాలు అందజేస్తున్న ఈదర హరిబాబు



చిన్నారులను అభినందిస్తున్న తహశీల్దారు

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందడుగు

ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మున్వర్‌సుల్తానా

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళలు చైతన్యంతో ముందడుగు వేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మున్వర్‌సుల్తానా పిలుపునిచ్చారు. కెవిపిఎస్, ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి సభను బుధవారం హెచ్‌సియం కాలేజీలో నిర్వహించారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎ.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో మున్వర్‌సుల్తానా మాట్లాడారు. ఏ సౌకర్యాలు లేని రోజుల్లోనే మహిళలకు అక్షరాలు నేర్పేందుకు ఆమె ముందుకు వచ్చారన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యపై శ్రద్ధ పెట్టి మహిళలు విద్యలో రాణించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నేటి సమాజంలో మహిళలకు చదువు చాలా ముఖ్యమన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి కె.రమాదేవి, నాయకులు గోవిందమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో : సావిత్రిబాయిపూలేను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని సమాజంలో దశ, దిశ నిర్దేశకులు కావాలని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షరాలు పి.రాజసులోచన పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఒంగోలు ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం(సావిత్రిబాయి పూలే జయంతి) యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రాజసులోచన మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు మరింత చైతన్యం కావాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఎస్.రవి, జిల్లా కార్యదర్శి జి.ఉమామహేశ్వరి, నాయకులు ఎ.అరుణకుమారి, కె.ఫూన్సీలక్ష్మీబాయ్, జ్యోత్స్నాదేవి, ఎల్.సుమతి, మాధవి, పి.హేమలత, ఆర్‌జి.కృష్ణకుమారి, కె.పద్మ, ఎస్.శారద, యుటిఎఫ్ జిల్లా గౌరవధ్యక్షులు డి.వీరాంజనేయులు, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి ఎన్.చిన్నస్వామి పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ : సావిత్రిబాయిపూలే జయంతిని పురష్కరించుకొని బిఎస్‌పి నాయుకులు బుధవారం మాతాశిశు వైద్యశాలలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా కన్వీనర్ ఎం.అంజిబాబు, జిల్లా అధ్యక్షులు జె.సంగీతరావు, ఒపిడిఆర్ సుధాకర్, పద్యకవి ఎం.రాజేశ్వరరావు, మత్స్యకార సంఘం నాయకులు జి.ఏడుకొండలు, యాదవ జెఎసి నాయకలు డేవిడ్, బిఎస్‌పి మహిళా నాయకులు సుప్రజ, డానియేలు, స్వాతి పాల్గొన్నారు.

మహా పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోలవరం ప్రాజెక్ట్ సాధన కోసం పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10 వరకు జరిగే మహాపాదయాత్రలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా కమిటీ కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మహాపాదయాత్ర వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈదా సుధాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వమే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ విభజన చట్టంలో పెట్టిందన్నారు. అసత్య వాగ్దానాలతో 2014 సాధారణ ఎన్నికల గెలిచిన బిజెపి- టిడిపిలు అధికారంలొకొచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా పోలవరం నిర్మాణంపై ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ప్రాజెక్ట్ అంచనాలను 400 శాతానికి పెంచి నిధులను దుర్వినియోగం చేయాలని చూస్తున్నారన్నారు. పోలవరం సాధన కోసం పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి ఈనెల 7న తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుండి మహా పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు. 10న పోలవరం వద్ద సామూహిక సత్యాగ్రహంతో పాదయాత్రను ముగిస్తారన్నారు. మహాపాదయాత్రలో జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అద్దంకి ఇన్‌చార్జి సీతారామాంజనేయులు, పిసిసి కార్యదర్శులు యాదాల రాజశేఖర్, గాదె.లక్ష్మారెడ్డి ఎస్‌కె.రసూల్, పైడి.యుగంధర్, శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, చిన్నారావు, బుజ్జి, టి.హనుమంతరావు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సుబ్బారావుకు అంతర్జాతీయ గుర్తింపు

చీరాల : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పి సుబ్బారావుకు అంతర్జాతీయ గుర్తింపు లభించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌నేషనల్ అసోసియేషన్ ఫర్ ది ఇంజనీర్స్ అండ్ ది కంప్యూటర్ సెంటిస్ట్స్ అనే అంతర్జాతీయ సంస్థ నందు ఆయనకు సభ్యునిగా గుర్తింపు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి రవికుమార్ తెలిపారు. ఈ సంస్థ అంతర్జాతీయంగా ఇంజనీర్ల మధ్య సమన్వయాన్ని సమకూర్చుతుంది, అకడమిక్, ఇండస్ట్రీ మధ్య సమన్వయాన్ని సమకూర్చు తున్నది. ఈ సందర్భంగా ఆయనను వివిధ విభాగాధిపతులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

ఫ్రీకాలింగ్‌లో సమయాలు మార్పు

మార్టూరురూరల్ : బిఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన నుంచి ఫ్రీకాలింగ్ సమయాలను మార్పు చేసినట్లు బిఎస్ఎన్ఎల్ జెటిఒలు చందలూరి రాంబాబు, కనమల శ్రీనివాసకుమార్ బుధ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల ఒకటవ తేది నుంచి రాత్రిపూట ల్యాండ్ లైన్ ఫ్రీకాలింగ్‌ను రాత్రి 10.30నుంచి ఉదయం 6గంటల వరకు చేసుకోవచ్చున్నారు. గతంలో రాత్రి 9గంటల నుండి ఉదయం 7గంటల వరకు ఫ్రీకాలింగ్ సదుపాయం ఉండేదని ఇప్పుడు మార్పులు చేశారన్నారు. ఆదివారం ఫ్రీకాలింగ్‌లో మాత్రం ఎటువంటి మార్పులు లేవన్నారు. వినియోగదారులు ఈ మార్పులు గమనించాలని కోరారు.

మందక్రిష్ణమాదిగను విడుదల చేయాలని వినతి

చీరాల రూరల్ : చీరాల మండలం విజయనగరకాలనీలో జన్మభూమి గ్రామసభ బుధవారం నిర్వహించారు. సభకు హాజరైన గ్రామంలోని ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తున్న తమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణం బేషరతుగా ఆయనను విడుదల చేయాలని కోరుతూ గ్రామసభలో ఉన్న అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. సభలో తహశీల్ధారు వెంకటేశ్వర్లు, ఎండిఒ వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి పృధ్వీ అరుణ, ఎడిఎ రాజకుమారి, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు బుడంగుట్ల లక్ష్మీనరసయ్య, చుండూరి రమేష్, టిడిపి నాయకులు దుడ్డు మధుబాబు, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

చీరాల రూరల్ : విద్యార్థినీలు మనోధైర్యం కోల్పోకుండా ఆత్మ విశ్వాసంతో అటు చదువులోను, ఇటు సమాజంలోను ధైర్యంగా ఉండాలని షీ టీమ్ ఎఎస్ఐ రాంబాబు అన్నారు. ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు మానసిక వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థినీలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ

చీరాల : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంతోషంగా జీవించగలమని ప్రభుత్వ మహిళ కళాశాల ఇన్‌ఛార్జి, ప్రిన్సిపల్ డి. వెంకయ్య అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రెండవ రోజు ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు వైకుంఠపురం 25వ వార్డులో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వైకుంఠపురం వీధుల్లో ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సమాన పనికి సమాన వేతనం కోసం ధర్నా

చీరాల యూనియన్ ప్రెసిడెంట్ బి రాజేష్


డిఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-చీరాల రూరల్

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే జీతాలు సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేధిక చీరాల యూనియన్ ప్రెసిడెంట్ బి రాజేష్, సెక్రటరీ ఎం మనోజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని ఎలక్ట్రికల్ డిఇ కార్యాలయం వద్ద బోజన విరామ సమయంలో సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిరసన తెలిపి, పలు నినాదాలు చేశారు. జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్టిబ్యూషన్ కంపెనీల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరిని విద్యుత్ సంస్థల్లోకి విలీనం చేసుకుని డిపార్ట్‌మెంటే నేరుగా జీతాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ రంగంలో సర్వీస్ అవుట్‌సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టే ఆలో చనను మానుకోవాలన్నారు. అనంతరం డిఇకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో కె పవన్ కుమార్, కె ప్రభాకరరెడ్డి, గంగాధర్ తదితరులుపాల్గొన్నారు.

అద్దె బస్సుల్లో కండక్టర్లను నియమించాలి


ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చీరాల రూరల్

చీరాల, విజయవాడ రూట్‌లోని హైయర్ బస్సులో కండెక్టర్‌లను నియమించాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ఎలీషా మాట్లాడుతూ ఒంగోలు, ఇంకొల్లు, రేపల్లె, విజయవాడ రూట్లను సర్వే చేయించా లన్నారు. గ్యారేజీలోని పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న కార్మికులు 12గంటల విధానాన్ని మార్చి 8గంటలకు కుదించాలన్నారు. కార్మికులకు సంబంధించి బస్టాండ్‌లో సరైన మరుగుదొడ్ల వసతులు కూడా కల్పించాలంటూ డిమాండ్‌లు చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాలువ శ్రీనివాసరావు, సాయిబాబా, సలీం, ఎస్ అంకయ్య, భార్గవి, నాగమణి, భారతి, కుసుమకుమారి, ఉమామహేశ్వరి, శేఖర్ పాల్గొన్నారు.

సుబ్బులు కుటుంబానికి ఆర్‌డిఒ పరామర్శ

ప్రభుత్వ పరంగా రూ.8.25 లక్షలు నగదు, ఉద్యోగం


ఆర్‌డిఒతో మాట్లాడుతున్న బాధితురాలు

ప్రజాశక్తి-చీరాల రూరల్

ఇటీవల మండలంలోని గవినివారిపాలెంలో అట్రాసిటి కేసులో మృతిచెందిన దేవర సుబ్బులు కుటుంబ సభ్యులను బుధవారం ఆర్‌డిఒ కమ్మ శ్రీనివాసరావు, డిఎస్‌పి ప్రేమకాజల్, దళిత నాయకులు సమక్షంలో పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు సుబ్బులు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మృతికి సంబంధించిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. గవినివారిపాలెంలో వివాదస్పద భూమిని, తహశీల్ధారు ఉత్తర్వులను ఆయన పరిశీలించారు. అనంతరంకుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాల తమను ఆదుకుంటామన్నారు. కలెక్టర్ ఉత్తర్వులు మేరకు గవినివారిపాలెం రావడం జరగిందన్నారు. వారిని పరామర్శించిన అనంతరం తహశీల్ధారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 2016 జిఒ నెం.95 ప్రకారం అట్రాసిటి కేసులో మృతి చెందిన బాధితులకు చెందవలసిన హక్కులను మృతుని కుటుంబ సభ్యులకు అందించనున్నామన్నారు. అందులో భాగంగా సుబ్బులు కటుంబానికి ప్రభుత్వ పరంగా రూ.8.25లక్షలు నగదు, అదే విధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. తహశీల్ధారు వెంకటేశ్వర్లు గవినివారిపాలెంలో స్థలంకు సంబందించి ఇచ్చిన నిషేద ఆజ్ఞలను పలు సవరణలను తక్షణమే చేయాలని ఆయన తహశీల్ధారు ఆదేశించారు. ఆయన వెంట దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, పౌరహక్కుల సంఘం నాయకులు పి జయరాం,ఎరుకల హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఎం కుమార్‌ధర్మా ఉన్నారు.

'సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు'

మార్టూరు

ప్రజల సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి -మాఊరు కార్యక్రమం చేపట్టిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరులోని పంచాయితీ కార్యాలయంలో బుధవారం ఐదవ విడత జన్మభూమి జరిగింది.తహశీల్దార్ మదుసూధనరావు ఎమ్మెల్యే చేతులమీదగా 335మందికి రేషన్ కార్డులు, 19మంది రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ బి ఎఫ్రాయిమ్, ఏఓ కె వెంకటకృష్ణ, పిఆర్ఎఈ ఎస్ వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల శాఖ కమీషనర్ పర్చూరు నియోజకవర్గ తప్రత్యేక అధికారి కెఆర్‌బిహెచ్ ఎన్ చక్రవర్తి తెలిపారు. పర్చూరు మండల చిన్ననందిపాడులో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో పాల్గొన్నారు. వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ కొమ్మమూరు సాగర్ కాలువల ద్వారా నీటి సరఫరా జరగడంతో బెట్ట పరిస్థితులను అధిగమిస్తున్నట్లు వ్యవసాయాధికారి కె శివనాగప్రసాద్ తెలిపారు. తాగునీరు కలుషితంగా వుందని గ్రామస్థులు సభ దృష్టికి తెచ్చారు. గుంటూరు ఛానల్‌ను పొడిగించాలని కోరుతూ ప్రత్యేక అధికారికి గ్రామస్థులు అర్జీ ఇచ్చారు. నల్లమడవాగు అభివృద్ధికి రూ.350కోట్లు ప్రభుత్వ నిధులు కేటాయించి ఒదని అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభించలేదని గ్రామస్తులు ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు.

కారంచేడు : గ్రామాల్లోని ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఎంపిపి మాదాసు మరియమ్మ అన్నారు. స్థానిక మండలంలోని కేశవరప్పాడులో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గత జన్మభూమిలో అర్జీలు పెట్టుకున్న వారికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

వేటపాలెం : అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశ్యంతో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి బండ్ల తిరుమలాదేవి అన్నారు. మండల పరిధిలోని పుల్లరివారిపాలెం గ్రామ పంచాయతీలో బుధవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. లబ్దిదారులకు రేషన్‌కార్డులు 11, 72 స్కాలర్‌షిప్‌లు, డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు రూ.14.60లక్షలు అందచేశారు. అదే విధంగా చంద్రన్న కానుకలు కూడా పంపిణీ చేశారు.

కుంకలమర్రులో నేత్రదానం

ప్రజాశక్తి - కారంచేడు


రవిపూర్ణచంద్రరావు

మండలంలోని కుంకల మర్రు గ్రామానికి చెందిన రావి పూర్ణచంద్రరావు (82) మంగళ వారం మరణించారు. వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు పెద్దకాకానికి చెందిన యన్‌ఆర్ఐ హాస్పటల్ వారికి తెలియ చేయగా హాస్పటల్‌కు చెందిన డాక్టర్లు లీల, సరళలు నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో రావి మురళీకృష్ణ, రావిపూడి నాగేశ్వరరావు, కోటేశ్వరమ్మ, గోపు కోటయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

13న ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఈనెల 13 నుండి మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో జరుగుతాయని నిర్వహక కమిటీ సభ్యులు గోరంట్ల భాస్కరరావు, కొణకంచి సుబ్బారావు బుధవారం తెలిపారు. 30 సంవత్సరాలుగా ఈ పోటీలు ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహిస్తున్నమని తెలిపారు.ఈ సంవత్సరం పెద్ద సైజు విభాగంలో ప్రథమ బహుమతికి రూ.60116లు అద్దంకి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు అన్నారు. పెద్ద సైజు, సబ్ జూనియర్ సేద్యం విభాగంలో 6 పళ్లు, నాలుగు పళ్లు, 2 పళ్లు విభాగాల్లో పోటీలు జరుగుతాయని వివరించారు. 6పళ్ల విభాగాల్లో ఐదేసి బహుమతులు, మిగిలిన విభాగాల్లో ఆరేసి బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పోటీల ప్రారంభోత్సవం రోజు ఉదయం కోడెదూడల అందాల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో రూ.35,116, సేద్యం విభాగంలో రూ.30,116లు, 6పళ్ల విభాగంలో రూ.25,116లు, 4 పళ్ల విభాగంలో రూ.15,116లు, 2 పళ్ల విభాగంలో 12,116లు ప్రథమ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందచేస్తామని తెలిపారు.

5న ముగ్గుల పోటీలు

ఇంకొల్లు : ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఈ నెల 5న ఏలూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తునట్లు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంభశివరావు తెలిపారు. ఈ పొటీలలో విజేతలకు మొదటి బహుమతి 5వేలు, ద్వితీయ,తృతీయ బహుమతులుగా 3వేలు, 2వేలు అందించనున్నట్లు తెలిపారు. కావునా మహిళలందరు ఈపోటీలలో పాల్గొనాలని కోరారు


మాట్లాడుతున్న డిఎస్‌పి ప్రేమకాజల్

పూలే కృషి అమోఘం

చీరాల రూరల్ : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రీభాయిపూలే మహిళా విద్యాభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని చీరాల డిఎస్‌పి ప్రేమకాజల్ అన్నారు. సావిత్రీభాయి పూలే 187వ జయంతి సందర్భంగా స్థానిక ఎన్‌జిఒ హోంలో యుటిఎఫ్ చీరాల ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో బుధవారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న డాక్టర్ బి గంగాదేవి, ఎస్‌టిఒ కె భాగ్యలక్ష్మీ, న్యాయవాది ఆలూరి మణి, వినీల పాల్గొని సావిత్రీభాయి సేవలను, ఆమె ఆశయాలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి రత్నకుమారి, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలరు జానమ్మ, సిహెచ్ మాధవి, చీరాల పట్టణ, మండల శాఖ, వేటపాలెం, ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు మండల శాఖ ప్రతినిధులు యుటిఎఫ్ నాయకులు జి హరిబాబు, కె వీరాంజనేయులు, గవిని శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

వలసల నివారణకు

ప్రత్యేక చర్యలు

ఉపాధి హామీ పథకం ఏపీడీ వెంకటేశ్వరరావు



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతం యర్రగొండపాలెం. వర్షాభావం, కరువు అధికంగా ఉన్న నియోజకవర్గం. భూగర్భ జలాలు అధికంగా వినియోగించుకుంటూ మెట్ట పంటలు పండిస్తున్న ప్రాంతం. ఈ నియోజకవర్గంలో 23 శాతం దళితులున్నారు. నిత్యం వలసలు వెళుతుంటారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీడీ టి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా కొండల చుట్టూ కందకాలు, రైతుల పొలాల్లో స్టెంచర్లు, బోరు బావుల రీచార్జ్, రైతుల భూముల్లో నీటి సంరక్షణ నిమిత్తం సేద్యపు కుంటల నిర్మాణం, గ్రామాల్లో నీటిని వృథా చేయకుండా నీటి నిల్వ కుంటల ఏర్పాటు, ఇంకుడు గుంతలు, చెరువుల్లో పూడికతీత, బంజరు భూముల్లో చెట్ల పెంపకం తదితర పనులు కూలీల ద్వారా చేయిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయనతో 'ప్రజాశక్తి' నిర్వహించిన ముఖాముఖి..

కూలీలకు ఉపాధి పనులు..

నియోజకవర్గంలో ఈ ఏడాది దోర్నాల మండలంలో 9131 కుటుంబాలకు 4.30 లక్షల పని దినాలు కల్పించి సరాసరి వేతనం రూ.139 చొప్పున కూలీలకు రూ.ఆరు కోట్లు చెల్లించారు. పెద్దారవీడు మండలంలో 8798 కుటుంబాలకు 4.23 లక్షల పని దినాలు కల్పించి సరాసరి వేతనం రూ.143 చొప్పున రూ.6.1 కోట్లు చెల్లించారు. పుల్లలచెరువు మండలంలో 10858 కుటుంబాలకు 5.70 లక్షల పని దినాలు కల్పించి సరాసరి వేతనం రూ.161 చొప్పున కూలీలకు రూ.9.2 కోట్లు చెల్లించారు. త్రిపురాంతకం మండలంలో 12931 కుటుంబాలకు ఏడు లక్షల పని దినాలు కల్పించి సరాసరి వేతనం రూ.143 చొప్పున కూలీలకు రూ.10 కోట్లు చెల్లించారు. యర్రగొండపాలెం మండలంలో 13,530 కుటుంబాలకు రూ.8.50 లక్షల పని దినాలు కల్పించి సరాసరి వేతనం రూ.148 చొప్పున కూలీలకు రూ.12.6 కోట్లు చెల్లించారు.



100 రోజుల పని దినాలు..

దోర్నాల మండలంలో 9131 కుటుంబాలకు గానూ 897 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించారు. సగటున ప్రతి కూలీకి 47 రోజులు పని దినాలు కల్పించారు. పెద్దారవీడు మండలంలో 8798 కుటుంబాలకు గానూ 847 కుటుంబాలకు 100 రోజులు పని కల్పించారు. సగటున ప్రతి కూలీకి 48 రోజులు ఉపాధి పనులు కల్పించారు. పుల్లలచెరువు మండలంలో 10,858 కుటుంబాలకు గానూ 1447 కుటుంబాలకు వంద రోజుల పని కల్పించారు. సగటున ప్రతి కూలీకి 53 రోజులు చొప్పున ఉపాధి పనులు చూపారు. త్రిపురాంతకం మండలంలో 12,932 కుటుంబాలకు గానూ 1484 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించారు. సగటున ప్రతి కూలీకి 54 రోజులు పని కల్పించారు. యర్రగొండపాలెం మండలంలో 13530 కుటుంబాలకు గానూ 2838 కుటుంబాలకు 100 రోజులు పని కల్పించారు. సగటున ప్రతి కూలీకి 63 రోజులు చొప్పున ఉపాధి పనులు చూపించాం.

సేద్యపు కుంటల నిర్మాణం..

దోర్నాల మండలంలో 1071 సేద్యపు కుంటలు మంజూరు కాగా 32 ప్రారంభ దశలో ఉన్నాయి. 164 పూర్తయ్యాయి. పెద్దారవీడు మండలంలో 2653 సేద్యపు కుంటలు మంజూరు కాగా 533 ప్రారంభ దశలో ఉండగా 772 పూర్తయ్యాయి. పుల్లలచెరువు మండలంలో 1246 సేద్యపు కుంటలు మంజూరు కాగా 158 ప్రారంభ దశలో ఉండగా 294 పూర్తయ్యాయి. త్రిపురాంతకం మండలంలో 1700 సేద్యపు కుంటలు మంజూరు కాగా 369 ప్రారంభ దశలో ఉండగా 319 పూర్తయ్యాయి. యర్రగొండపాలెం మండలంలో 1694 సేద్యపు కుంటలు మంజూరు కాగా 234 ప్రారంభ దశలో ఉండగా 819 పూర్తయ్యాయి.

నిలిచిపోయిన వేతనాలు..

2015 నుంచి 2017 వరకు కూలీలకు రావాల్సిన వేతనాలు వారికి రాకుండా సస్పెండ్ అకౌంట్లలో నిలిచిపోయాయి. వాటిలో దోర్నాల మండలంలో రూ.1.82 లక్షలు, పెద్దారవీడు మండలంలో రూ.3.27 లక్షలు, పుల్లలచెరువు మండలంలో రూ.5.51 లక్షలు, త్రిపురాంతకం మండలంలో రూ.7.15 లక్షలు, యర్రగొండపాలెం మండలంలో రూ.8.70 లక్షలు చొప్పున కూలీలకు రావాల్సి ఉంది. ఇవన్నీ సస్పెండ్ అకౌంట్లలో నిలిచిపోయాయి.

జలసిరితో రైతుల్లో వెలుగులు..

ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా త్రిపురాంతకం మండలంలో గల 22 గ్రామాల్లో 1100 బోర్లను జలసిరి పథకం ద్వారా వేశారు. పుల్లలచెరువు మండలంలో గల ఐదు గ్రామాల్లో 400 బోర్లను జలసిరి పథకం ద్వారా వేశారు. అందుకోసం రూ.4.35 కోట్లు ఖర్చు చేశారు.

సోలార్ విద్యుత్ కోసం..

జలసిరి బోర్లకు సోలార్ విద్యుత్ కోసం ఎస్సీ, ఎస్టీలు రూ.ఆరు వేలు చొప్పున చెల్లిస్తే రూ.49 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. అలాగే ఓసీ, బీసీలు రూ.25 వేలు చెల్లిస్తే ప్రభుత్వం రూ.30 వేలు చెల్లిస్తుంది. ఇలా చెల్లించిన ఒక్కో రైతుకు రూ.3.69 లక్షలు విలువైన సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ట్రాన్స్‌కో, నెట్ క్యాప్‌లు కలిసి ఏర్పాటు చేస్తాయి.

5 వేల ఎకరాలకు నీటి సౌకర్యం..

జలసిరి బోర్ల ద్వారా త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లోని రెండు వేల కుటుంబాల రైతులకు చెందిన ఐదు వేల ఎకరాలకు నీటి సౌకర్యం అందనుంది. దీంతో మెట్ట భూములు సైతం నీటి సౌకర్యం గల భూములుగా మారి రత్నాలు పండనున్నాయి.

ఉపాధి నిధులతో ఉద్యాన పంటలు..

ఉపాధి నిధులతో దోర్నాల మండలంలో 54 ఎకరాలు, పెద్దారవీడు మండలంలో 302 ఎకరాలు, పుల్లలచెరువు మండలంలో 359 ఎకరాలు, త్రిపురాంతకం మండలంలో 206 ఎకరాలు, యర్రగొండపాలెం మండలంలో 187 ఎకరాల్లో యాపిల్ బేర్, మామిడి, నిమ్మ, బత్తాయి, దానిమ్మ తోటలు సాగులో ఉన్నాయి

ఉపాధితో వలసలు మాయం

గతంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో వేలాది మంది రైతులు వ్యవసాయ పనులు లేక, ఉపాధి దొరకక ఏడాదిలో నాలుగు నెలల పాటు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు. ప్రస్తుతం పని కల్పించాలని అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పని కల్పిస్తుండటంతో వలసలు వెళ్లే వారి సంఖ్య వేల నుంచి వందలకు చేరుకుంది. అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ బడ్జెట్ ప్రణాళిక వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటా.. ఇప్పటికే గుర్తించిన పనులను మంజూరు చేయించి అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పని కల్పించి వలసలను నిరోధిస్తా. ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించేందుకు కృషి చేస్తా.

ప్రజాశక్తి
www.prajasakti.com
ప్రకాశం
గురువారం 4 జనవరి 2018

విద్యార్థి దశలోనే విప్లవ భావాలు..

- ఎర్రజెండాకు బీజం వేసిన గుజ్జుల యలమందారెడ్డి
- కనిగిరి తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ స్థాపకుల్లో ముఖ్యులు
- కష్టజీవుల కోసం కడ వరకూ పోరాడిన నేత

ప్రజాశక్తి-పిసిపల్లి


విద్యార్థి దశ నుండే విప్లవ భావాలు కలిగి కనిగిరి తాలూకాలో ఎర్రజెండాకు బీజం వేసిన నేత గుజ్జుల యలమందారెడ్డి. కనిగిరి తాలూకాలో మొట్టమొదటి కమ్యూనిస్టు పార్టీ స్థాపకుల్లో ఆయన ముఖ్యులు. కష్టజీవుల కోసం కడ వరకూ పోరాడారు.

పిసిపల్లి మండలంలోని నేరేడుపల్లికి చెందిన గుజ్జుల కోటిరెడ్డి, గురవమ్మకు 1923లో యలమందారెడ్డి జన్మించారు. ప్రాథమిక విద్యను నేరేడుపల్లిలో ముగించుకుని చాగంరెడ్డి నరసింహారెడ్డి, కాశింసాహెబ్, మరో తొమ్మిది మందితో కలిపి రామగోవిందాపురంలో ఆరో తరగతిలో చేరారు. అక్కడ చదివే రోజుల్లోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. 1939లో ఒంగోలులోని ఎబిఎం కాలేజీలో చేరారు. గ్రామంలో జమీందారీ వ్యతిరేక పోరాటాలు మొదలు జాతీయస్థాయిలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం స్థాపన వరకు ఆయన ప్రస్థానం కొనసాగింది. ఆయన వద్ద రాజకీయాలు నేర్చుకొని కమ్యూనిస్టు సభ్యత్వం తీసుకున్న కోటపాటి గురుస్వామిరెడ్డి, సూరా పాపిరెడ్డి శాసనసభ్యులుగా పనిచేశారు. ఆయన సహచరుడు చాగంరెడ్డి నరసింహారెడ్డి నేరేడుపల్లి సర్పంచ్‌గా రెండు దఫాలు పనిచేశారు. పుట్టింది సాధారణ రైతు వర్గంలో అయినా కష్టజీవుల కోసమే పని చేశారు. దోపిడీ లేని సమాజం కోసం చివరివరకు కృషి చేశారు. మొట్టమొదట కనిగిరి తాలూకాలో 1942లో జమీందారీ వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించి నేరేడుపల్లి నుండి పిల్లివారిపల్లి వరకు సాగిన రైతు కూలీ యాత్ర విజయవంతమవడంలో యలమందారెడ్డి కృషి మరువలేనిది. కమ్యూనిస్టు పార్టీలో ఉండి కనిగిరిలో స్టూడెంట్ ఫెడరేషన్‌ను స్థాపించారు. 1941లో ఒంగోలు ఎబిఎం హైస్కూల్‌లో డిటెన్షన్ విధానానికి వ్యతిరేంగా పోరాడారు. ఆనాడు విద్యార్థి సమస్యలపై సమ్మెకు నాయకత్వం వహించి హైస్కూల్‌లో ఫెడరేషన్‌కు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1943లో నెల్లూరుకు విద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. వెంకటగిరి జమీందారీ పాలనకు వ్యతిరేకంగా నెల్లూరులో ఉద్యమం నిర్వహించడంలో అగ్రభాగాన ఉన్నారు. జమీందారీ వ్యతిరేక ఉద్యమం కోసం మద్రాసు వెళ్లే రైతు దళంలో పాల్గొన్నారు. ఆయనపై అరెస్టు వారెంట్ జారీ అయింది. నిత్యం ప్రజల మధ్య ఉండి పేద ప్రజల కోసం కష్టపడుతున్న ఆయనను పోలీసులకు చిక్కకుండా కష్టజీవులే కాపాడారు. కనపడితే కాల్చివేయమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కష్టజీవులే ఆయనను కంటికి రెప్పలా కాపాడారు. రహస్య జీవితంలో నుండి 1951లో బయటకు రావడంతో పోలీసులు అరెస్టు చేశారు. జైలులో ఉండి కనిగిరి శాసనసభకు 1952లో పోటీ చేయగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. శాసనసభ్యులుగా ఉన్నప్పటికీ కనిగిరి తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ బలపడే విధంగా కృషి చేశారు. 1955లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఓడిపోయినప్పటికీ కనిగిరి నుండి యలమందారెడ్డి రెండోసారి విజయబావుటా ఎగురవేశారు. 1957లో శాసన సభ్యులుగా ఉండి మార్కాపురం లోక్‌సభకు పోటీ చేసి, ఓటమి చెందారు. తిరిగి 1962లో అదే పార్లమెంట్ స్థానం నుండి విజయం సాధించారు. 1966లో ప్రభుత్వ నిర్బంధఖాండను నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. అప్పట్లో ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం సిటిజన్ కంపెనీ వాచ్‌ను అందజేసింది. ఆ గడియారం తనకు అవసరం లేదని, వైద్యులకు అవసరమని గుర్తించి కనిగిరిలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, వైద్యులుగా ఉన్న బత్తుల శివరామిరెడ్డికి ఇచ్చారు. అతి సాధారణ జీవితం గడిపి ఉన్నతమైన విలువలన పాటించారు. ఎలాంటి నీటి సౌకర్యం లేని కనిగిరి ప్రాంతానికి సాగునీటికి





కోసం నందికొండ ప్రాజెక్టు కావాలని.. అందుకోసం తీవ్రంగా కృషి చేశారు. ఈయనకు శిష్యులుగా ఉన్న కోటపాటి గురుస్వామిరెడ్డి, సూరా పాపిరెడ్డిలను వెంట తీసుకెళ్లి సాగర్ జలాల కోసం ఉద్యమించారు. వెలుగొండ ప్రాజెక్టు ఆవశ్యకతను గుర్తించి కనిగిరి నుండే జీబుజాతాను నిర్వహించారు. ఆయనకు అన్నం పెట్టిన బుడ్డారెడ్డిపల్లిలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించి కె.ఓబుల్‌రెడ్డి, శ్రీరాములరెడ్డిలను పార్టీ నాయకులుగా తయారు చేశారు. ఆయన స్వయంగా రాసిన 'పొలికేక' పాట ఎంతో ప్రాచుర్యం పొందింది. నాగార్జున సాగర్ నీటి కోసం ఆయన రాసిన పాట ఊరూరా నేటికీ పాడుతుంటారు. కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంతాల మధ్య వచ్చిన విభేదాల వల్ల ఆయన సిపిఐ వైపు వెళ్లారు. సిపిఐలో రాష్ట్ర కేంద్రంలో క్రియాశీలకంగా పనిచేశారు. కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగానూ బాధ్యతలు నిర్వహించారు. ఆయన గుంటూరు జిల్లాకు చెందిన సరళాదేవిని వివాహం చేసుకున్నారు. ఆమె కూడా సిపిఐలో క్రియాశీలక పాత్ర పోషించారు. 1953లో నెల్లూరులో మహిళా సంఘాన్ని స్థాపించారు. 1965లో మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, 1976లో అఖిల భారత మహిళా సమాఖ్య కార్యదర్శిగా, 1995లో సిపిఐ కేంద్ర కార్యవర్గ సభ్యురాలిగా పనిచేశారు. ఆమె మంచి వక్త. దంపతులిద్దరూ రష్యా, జర్మనీ దేశాలు పర్యటించారు. వీరికి ఉన్న ఏకైక కుమారుడు డాక్టర్ రవీంద్ర వైద్యవృత్తి కోసం జర్మనీ వెళ్లారు. అక్కడ కమ్యూనిస్టు పార్టీ తరుపున ఆల్ట్‌బ్రాండ్ పట్టణంలో మేయర్‌గా గెలిచారు. పిసిపల్లి మండలంలో మారెళ్ల చెరువును ఏర్పాటుచేసిన ఘనత కూడా ఆయనకే దుక్కుతుంది. తలకొండపాడు చెరువు మోపాడు రిజర్వాయర్‌ను ఆయన డిమాండ్ మేరకే తరువాత కాలంలో ప్రభుత్వాలు నిర్మించాయి. యలమందారెడ్డి 74వ ఏట 1997 ఏప్రియల్ 27న హైదరాబాద్‌లో మరణించారు. 1998 ఏప్రియల్ 4న సరళాదేవి మృతిచెందారు. యలమందారెడ్డి దంపతుల విగ్రహాలను కనిగిరిలో, యలమందారెడ్డి విగ్రహాన్ని నేరేడుపల్లిలో ఆవిష్కరించారు.



సిపిఎం ప్రచారం

ఈ నెల ఎనిమిది నుంచి కనిగిరిలో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహించనున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒంగోలులో శ్రమదానం చేపట్టగా సంతనూతలపాడులో బైక్ ర్యాలీ నిర్వహించారు.

సంతనూతలపాడులో బైక్ ర్యాలీ

సంతనూతలపాడు: కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంతనూతలపాడులో పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సుందరయ్య భవనం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. అనంతరం స్థానిక బస్టాండు సెంటర్‌లో జరిగిన సభలో సంతనూతలపాడు డివిజన్ కార్యదర్శి మాబు మాట్లాడారు. భవిష్యత్‌లోనూ జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం చేసే పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, మస్తాన్, అబ్బూరి వెంకటేశ్వర్లు, అన్ను వెంకట సుబ్బారావు, తేళ్ల ప్రభుదాసు, పి.బ్రహ్మయ్య, దాసరి చిన్న బాబు, బివి.రమణారావు, ఈదర సుబ్బారావు పాల్గొన్నారు.


సంతనూతలపాడులో బైక్ ర్యాలీ

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

సిఎస్‌పురం: ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం డివిజన్ కార్యదర్శి సయ్యద్ హనీఫ్ విమర్శించారు. సిఎస్‌పురంలోని నారాయణస్వామి కాంప్లెక్స్‌లో శాఖ కార్యదర్శుల సమావేశం తిరుపతిరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలు అరికట్టాలంటే వెలుగొండ నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల ఎనిమిదిన కనిగిరిలో జరిగే బహిరంగ సభలో రైతులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి, బిజిరాజు, ఖాజావలి, రత్నం, అజీద్‌బాషా, ఆదినారాయణ, సుబ్బయ్య, నారాయణ, రమణమ్మ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

జిల్లా మహాసభల సందర్భంగా సిపిఎం కార్యకర్తలు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టౌన్ శాఖ కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. ప్రజలు కలుషిత నీటిని వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో నారాయణ రమణమ్మ, సుబ్బయ్య, రత్నం, ఖాజావలీ పాల్గొన్నారు.

నగరంలో శ్రమదానం

ఒంగోలు టౌన్: సిపిఎం జిల్లా మహాసభలను పురస్కరించుకొని బుధవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో రంగారాయుడు చెరువు కట్ట మీద శ్రమదానం చేశారు. కట్ట కింద ఉన్న చెత్త, పిచ్చిమొక్కలు తీసివేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, నగర కమిటీ సభ్యులు దామా శ్రీనివాసులు, మారెళ్ళ సుబ్బారావు, తంబి శ్రీనివాసులు, కంకణాల రమాదేవి, అత్తంటి శ్రీనివాసులు, ఎస్‌డి.హుస్సేన్, శ్రీరామ శ్రీనివాసులు, కెఎఫ్ బాబు, సిహెచ్.రమాదేవి, నాయకులు ఆళ్ల సీతామహాలక్ష్మి, డివి.సుబ్బయ్య, జి.బాలకృష్ణ పాల్గొన్నారు.


నగరంలో శ్రమదానం చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

సిపిఎం జిల్లా మహాసభలలో చర్చించే తీర్మానాలపై

ప్రజలు సూచనలివ్వాలి

- వాగ్దానాలను నెరవేర్చకపోవడానికి కారణాలేమిటో టిడిపి చెప్పాలి
- ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో విచ్చలవిడిగా పెరిగిన అవినీతి
- కనిగిరిలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు టౌన్

ఈ నెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా 12వ మహాసభలలో చర్చించే తీర్మానాలపై ప్రజలు సూచనలు, సలహాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు ప్రజలను కోరారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో పూనాటి మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి చంద్రబాబు ప్రకటించిన తొమ్మిది వాగ్దానాలనూ నేటికీ అమలు చేయకపోవడానికి గల కారణాలను టిడిపి ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల క్రితం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయన్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి తొమ్మిది అంశాలపై హామీలిచ్చిందన్నారు. ఈ తొమ్మిది వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో విచ్చిలవిడిగా అవినీతి పెరిగిందన్నారు. నీరు-చెట్టు పేరుతో చేసిన పనులలో సుమారు రూ.150 కోట్ల అవినీతి జరిగిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన డబ్బులలోనూ భారీగా అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీలలో వెల్లడైందన్నారు. ఇసుక మొదలు ప్రభుత్వ ఆఫీసుల వరకు అవినీతి తీవ్రంగా పెరిగిందన్నారు. బ్రాహ్మణ, కాపు, ఇతర కార్పొరేషన్ల పేరుతో అధికార పార్టీకి అనుకూలమైన, అనర్హులైన వారికి సబ్సిడీ రుణాలను భారీగా ముట్టజెప్పారని విమర్శించారు. ఎస్‌సి కార్పొరేషన్ పేరుతో వచ్చిన నిధులను మెక్కేశారని దుయ్యబట్టారు. జిల్లా పాల డెయిరీ అప్పుల్లో ఉందన్నారు. డెయిరీ, పిడిసిసి బ్యాంక్, డిసిసిబిలోనూ భారీగా అవకతవకలు, అవినీతి జరిగాయన్నారు. ఈ మూడు సంస్థలలో అవినీతి జరగలేదని టిడిపి నాయకులు చెప్పగలరా? అని ప్రశ్నించారు. అవినీతి, లోపాలపై త్రిసభ్య కమిషన్‌తో విచారణ జరిపించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులను కరువు వెంటాడిందన్నారు. వీరిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. సాగర్ నీరు వాటాలో 75 టియంసిలు రావాల్సి ఉందన్నారు. ఏ సంవత్సరం 20 టియంసీలకు మించి సాగర్‌నీరు రాలేదన్నారు. ఇలా అన్ని రంగాలలోనూ జిల్లా వెనుకబడి ఉందన్నారు. ఈ పరిస్థితులలో సిపిఎం జిల్లా 12వ మహాసభలు ఈ నెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు 56 మండలాల నుండి 296 మంది ఎంపికయిన ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న 22 అంశాలను తీర్మానాలుగా మహాసభలలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. తీర్మానాలను సూచనల కోసం ప్రజల ముందు ఉంచుతున్నామన్నారు. వీటిపై ప్రజలు కూడా ఈ నెల ఏడులోపు సుందరయ్య భవన్‌కు తమ సలహాలు, సూచనలు అందేలా పంపించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన సూచనలపై కూడా మహాసభలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మహాసభల అనంతరం తీర్మానాల అమలు కోసం మహోద్యమాన్ని నిర్మిస్తామని, ఐక్య కార్యాచరణతో ఈ ఉద్యమాన్ని నడుపుతామని తెలిపారు. కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

సమస్యల గురించి పట్టించుకోవడం లేదు..

జిల్లాలో టిడిపి తరపున పది మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, వీరంతా జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి అనేకసార్లు జిల్లా పర్యటన చేశారన్నారు. ఆయన హామీలు ఇవ్వడం తప్ప అమలుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వెలుగొండను ఆరు నెలల్లో పూర్తిచేస్తామని మరోమారు చెప్పారన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు ఇవ్వకుండా ఎలా పూర్తిచేస్తారని ప్రశ్నించారు. కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం తీర్మానాలను విడుదల చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్‌కె.మాబు పాల్గొన్నారు.

మహాసభలలో చర్చించే తీర్మానాలు ఇవే..

- జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలి..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
- పేదల భూములను ప్రభుత్వం ఆక్రమించడం నివారించాలి.
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి
- పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి
- ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి.
- అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి సమగ్రచట్టం చేయాలి.
- స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.
- జిల్లాలో ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించాలి.
- మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి.
- మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి
- డ్వాక్రా మహిళలకు రుణాలు రద్దు చేయాలి
- ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి.
- హాస్టల్ విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచాలి, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి, విద్యా ప్రమాణాలు పెంచాలి
- వృత్తిదార్ల సమస్యలను పరిష్కరించాలి.
- ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలి.
- దళితులపై దాడులను అరికట్టాలి.
- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి.
- ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను సక్రమంగా అమలు చేయాలి
- ఇళ్లు, ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించాలి.
- కౌలు రైతుల సమస్యను పరిష్కరించాలి.
- ఒంగోలులో ఓపెన్ థియేటర్‌ను ప్రారంభించాలి, కళాకారుల సమస్యలు పరిష్కరించాలి.
- సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి, చంద్రన్న మాల్స్‌ను నిలిపివేయాలి.
- విద్య, వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలి, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి.
- ఒంగోలు డెయిరీలో అవినీతిని అరికట్టాలి, డెయిరీని కాపాడుకోవాలి.
- ప్రజాఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలి.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రులు

మంత్రి శిద్దా రాఘవరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రతి ప్రభుత్వ వైద్యశాలనూ కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశామని, ప్రజల చెంతకే ప్రభుత్వం అన్న స్ఫూర్తితో ముందుకు పోయే ఉద్దేశ్యంతో 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ శాఖామాత్యులు శిద్దా రాఘవరావు అన్నారు. బుధవారం శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం గ్రామంలో జరిగిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. జన్మభూమి ద్వారా గ్రామాలను చైతన్య పరిచి వారి బాగోగుల గురించి చర్చిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం, ఆనందం అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఏ సమయంలోనైనా ఆస్పత్రికి వెళితే వైద్యం అందేలా చేశామన్నారు. ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ప్రతి శాఖనూ సమన్వయం చేసుకుని పనిచేస్తున్నామన్నారు. అవినీతిలో కూరుకుపోయిన జగన్మోహన్‌రెడ్డి ప్రతి శుక్రవారం సిబిఐ కోర్టుకు వెళుతున్నారన్నారు. కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఊళ్ళపాలెం గ్రామాన్ని రూ.16 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఒవి.రోడ్డు సముద్రం వరకు నిర్మాణం జరుగుతుందన్నారు. మంత్రి శిద్దా రాఘవరావు ఆర్అండ్‌బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రోడ్డు వచ్చిందని గుర్తు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు విదేశీ విద్య అందించడం జరుగుతుందన్నారు. అనంతరం మత్యకారులకు వలలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేసి బాలామృతం అందజేశారు. తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వేల్పుల శింగయ్య శింగరాయకొండలో రిజిస్ట్రేషన్‌లు జరగడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి ముఖ్యమంత్రితో చర్చించి సమస్యను పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు అనిల్‌కుమార్ మౌర్య, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి జెన్నెమ్మ, సర్పంచ్ ఆరేటి లక్ష్మీనారాయణ, ఎంపిపి యాటగిరి శోభారాణి, జెడ్పిటిసి పొనుగోటి ఎస్తేరమ్మ,ఎండిఓ ఎస్‌కె.జమీవుల్లా, తహశీల్దార్ ఎస్‌విఎస్ కామేశ్వరరావు,ఎంఇఓ బి.శివన్నారాయణ, హౌసింగ్ డిఇ బివి.శర్మ, సిడిపిఓ కె.ఉమ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శిద్దా రాఘవరావు

టిడిపి బాధ్యుల సమావేశం

కందుకూరు : టిడిపి రాష్ట్ర నాయకత్వ శిక్షణా శిబిర బాధ్యులకు గుంటూరు జిల్లా మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్‌లో శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వివిధ కొత్త అంశాల మీద ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఇకపై శిక్షణ సక్రమంగా నిర్వహించేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాలు పర్యవేక్షకులు పెద్ది రామారావు, శిక్షకులు అనంత్, కందుకూరు శిబిరం డైరెక్టర్ దాసరి రాజా, కందుకూరు జెడ్పిటిసి కంచర్ల శ్రీకాంత్ చౌదరి, సమన్వయకర్త కాకర్ల మల్లికార్జునరావు, పరమేశ్వరరెడ్డి, చైతన్య, పాపారావు పాల్గొన్నారు.

కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

గుడ్లూరు : ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణకోసం పోరాటం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడానికి నిరసనగా స్థానిక ఎంఆర్‌పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను స్థానిక బస్టాండ్ కూడలిలో దహనం చేశారు. మందక్రిష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు విజయ్‌కుమార్, సుందరం, జైపాల్, దివాకర్ మాదిగ భాస్కర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఆదర్శమూర్తికి నివాళి

ప్రజాశక్తి - జరుగుమల్లి

అవయవదానంతో పలువురికి పునర్జన్మ ప్రసాధించిన అమృ తమూర్తి పిన్నిక పద్మావతి దిశదశ కర్మ కార్యక్రమాలు బుధవారం ఆమె స్వగ్రామం పంగులూరివారిపాలెంలో జరిగాయి. ఈ సందర్భంగా పద్మావతి భర్త పిన్నిక శ్రీనివాసరావును, కుమారులను పలువురు ఎమ్మెల్యేలు పరామర్శించారు. పుట్టెడు దుఖంలోనూ మరొకరి జీవితాల్లో వెలుగులు నింపిన వారి స్ఫూర్తిని పలువురు కొని యాడారు. పద్మావతికి నివాళులర్పించిన వారిలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనా ర్ధనరావు, కందుకూరు ఎమ్మెల్యే రామారావు, ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు, మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, కొండపి వైసిపి ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు, దామచర్ల సత్యనారాయణ, కరణం వెంకటేష్, గొర్రెపాటి శ్రీనివాసులు, జరుగుమల్లి ఎంపిపి పోటు పద్మావతి, జరుగుమల్లి జెడ్పిటిసి గాలి పద్మావతి, టంగుటూరు ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాసమురళీ, చాగంటి శ్రీహరిరావు, జరుగుమల్లి టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, డెయిరీ డైరెక్టర్ కంచర్ల ప్రసాద్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు నాయకులు భారీగా ప్రజలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అవగాహన

ప్రజాశక్తి- శింగరాయకొండ

సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు రామయపట్నం మెరైన్ పోలీసులు బుధవారం అవగాహన కల్పించారు. మెరైన్ ఎస్ఐ ఎంవి.శివకుమార్ ఆధ్వర్యంలో పాకల, సముద్ర తీరం ప్రాంతంలోని మత్స్యకారులకు వేటకువెళ్ళే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బోటులో ఉంటున్న మత్యకారులు వేట సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై వారికి వివరించారు.అనంతరం తీర ప్రాంతానికి సముద్ర స్నానానికి వచ్చే వారికి కూడా జాగ్రత్తల గురించి వివరించారు. సముద్ర మార్గం ద్వారా అనుమానపు వ్యక్తులు ఎవరైన వస్తే సమాచారం అందించాలని వారు కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ఎఇ మధుబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేసేందుకు కొత్త కండక్టర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉన్నందున గురువారం తానికొండవారి కొస్టారు,. బిలాల్‌నగర్,ప్రకాశం కాలేజి, దూబగుంట ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

జన్మభూమిలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-పొన్నలూరు

ప్రజా సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపిపి మండవ వీరకుమారి అన్నారు. మండలంలో కె.అగ్రహారం, తిమ్మపాలెం గ్రామాలలో బుధవారం 5వ విడత 'జన్మభూమి - మన ఊరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. టిడిపి మండలాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ఎంపిడిఒ పి.పద్మజ, ఎస్‌కె.మహ్మద్ హుస్సేన్ ఎంపిటిసి పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, డీలర్ పసల రమణయ్య, ఎన్.మాల్యాద్రి, వి.తిరుపాలు, జి. మల్లికార్జున పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి హనుమంతునిపాడు

మండలంలోని పలు పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ గుర్రం పెద్దిరాజు, ఉపాధ్యాయులు సావిత్రిభాయి పూతే చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాలు రాఘవమ్మను ఈసందర్భంగా సన్మానించారు. బడుగు బలహీన వర్గాల మహిళల్లో విద్యాభివృధికి సావిత్రిభాయిపూలే ఎనలేని కృషిచేశారని ఎంఇఒ కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటపాటి శేషయ్య జివి సురేష్‌బాబు డి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పి కేశవరావు మర్రి మోషె మల్లిఖార్జున నరసింహారావు శ్రీనివాసులు పాల్గొన్నారు. స్థానిక జెడ్పి ఉన్నతపాఠశాలలో రసీదుపురం శీతారాంపురం ఎంపిపి పాఠశాలల్లో దాసరిపల్లి కోటతిప్పల లింగంగుంట్ల రామాయిపల్లి ఏంపియుపి పాఠశాలల్లో సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

శింగరాయకొండ : స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం సాయంత్రం సావిత్రిబాయ్ పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డి.జయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా బామ్‌సెప్ జాతీయ కార్యదర్శి చింతల శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నిరంజన్ పాల్గొన్నారు. గురుకుల విద్యార్థులకు సావిత్రి బాయ్ పూలే జీవిత విశేషాల గురించి వివరించారు. అనంతరం వారికి పరీక్ష నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధన్యాసి మాల్యాద్రి. పి.కృష్ణయ్య, యర్రమాల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : సావిత్రిబాయ్ పూలే జయంతి సందర్భంగా బుదవారం నాడు ఉలవపాడులోని సౌత్ ఎంపిపి పాఠశాలలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురజాల ప్రసాదరావు, గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు, దార్ల కోటేశ్వరరావు, బిజెపి నాయకుడు కృష్ణారెడ్డి, దామతోటి వెంకట్రావు, వైస్ సర్పంచ్ జి.మాల్యాద్రి, ఉపాధ్యాయురాళ్లు రత్నకుమారి, విజయలక్ష్మి, వార్డు సభ్యులు ఊటుకూరి సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : సావిత్రిభాయ్ జయంతి సందర్భంగా పట్టణంలోని మార్కెట్ పక్కన గుడిసెల్లో ఉంటున్న పేదపిల్లలకు జాతీయ బిసి ప్రజా చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎదురూరి రాజేశ్వరాచారీ, అమ్మా వెల్ఫేర్ అధ్యక్షులు బివి.రామణలు రాత పుస్తకాలు అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరాచారీ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, వసంతలక్ష్మి, రమేష్, వడ్లమూడి శేఖర్, కల్లగుంట మోహన్‌రావు, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు

నిరసనలు.. నిలదీతలు

(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేయడం ఏం న్యాయం. ఓట్లు వేయటమే చేసిన పాపమా?' అని ఆవేదన వెలిబుచ్చారు. అభివృద్ధి చేశామని ప్రచారం చేసుకోవటానికే వచ్చారు తప్ప తమ సమస్యలను పరిష్కరించడానికి కాదంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికార పక్షానికి చెందిన స్థానిక చోటా నాయకులు ప్రజలతో కలిసి అధికారులపై ధ్వజమెత్తడం కొసమెరుపు. ప్రజల రగడను సద్దుమణిగేలా చేయలేక మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి మంచి నీళ్లు తాగాల్సి వచ్చింది. మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్, కమిషనర్ కెవి పద్మావతితో హామీ ఇప్పించడంతో మహిళలు శాంతించారు. ఈ సభలో మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్, వైస్‌చైర్మన్ వివిఆర్ మనోహర్‌రావు, మేనేజర్ ఐ ప్రసాద్, టిపిఎస్ శాంతి, ఏఇ అంజిరెడ్డి, మెప్మాసిబ్బంది, వైద్యఅధికారులు జయరామయ్య పాల్గొన్నారు.

నీటి సమస్యపై నిలదీసిన ప్రజలు

వలేటివారిపాలెం : మండలంలోని నేకునాంపురం, నూకవరం గ్రామాలలో బుధవారం జన్మభూమి గ్రామ సభలో నేకునాంపురం ఎస్‌సి కాలనీకి చెందిన మహిళలు నీటి ససమ్యపై అధికారులను ప్రశ్నించారు. కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించినా ఫలితం లేదని మాజీ సర్పంచ్ బొమ్మల మాలకొండయ్య అధికారులను నిలదీశారు. అనంతరం ప్రభుత్వ పథకాలను అధికారులు వివరించారు. వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు స్వీకరించారు. ఈ గ్రామ సభల్లో తహశీల్దార్ సుబ్బారావు, ఎండిఒ విజయశేఖర్. ఎంపిపి బండారు మాధవి, ఘట్టమనేని సుబ్బారావు, నేకునాంపురం సర్పంచ్ కంచర్ల ప్రకాశరావు, టిడిపి నాయకులు ఇంటూరి యలమంద, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యపై నిలదీసిన రైతు

ఉలవపాడు : మన్నేటికోట పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి జెడ్.రాయుడుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా ఊరు నుండి పొలాల్లోకి వెళ్ళే విద్యుత్ లైన్ నుంచి డబ్బులు ఇచ్చిన వారికే లైన్లు పొడిగించి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. దాని వల్ల మాకు అన్యాయం జరుగుతోంది' అని విద్యుత్ శాఖ అధికారిపై రైతులు ధ్వజమెత్తారు. ఎంపిడిఒ ప్రభాకర్‌బాబు కలగజేసుకుని పాత కనెక్షన్లు ఉన్న రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని, అలా చేయని పక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని, అవసరమైతే సస్పెండ్ చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు పోతుల రామారావు పాల్గొని ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. అనంతరం పలువురికి చంద్రన్న భీమా పథకం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఫీమహ్మద్ పాల్గొన్నారు.

పింఛన్ల సమస్యపై అక్కచెరువులో ఆగ్రహం

పొదిలి టౌన్ : మండలంలోని అక్కచెరువులో జరిగిన గ్రాసభ రసాభాసగా సాగింది. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, తాగునీరు వంటివాటిని కూడా అధికారపార్టీ వారికే ఇస్తున్నారని జన్మభూమి గ్రామ సభలో అధికారులను, జన్మభూమి కమిటీ సభ్యులను స్థానికులు నిలదీశారు. ఇప్పటికి నాలుగు సార్లు జన్మభూమి సమావేశాలు జరిపారనీ, వాటిలో ఏ సమస్యనూ పరిష్కరించకుండా 5వ విడతకు వచ్చారని అధికారులను నిలదీశారు. అధికారులు కేవలం జన్మభూమి కమిటీ సభ్యులు సూచించన వారికే పింఛన్లు ఇచ్చారని ఆరోపించారు. ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 80 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారనీ, కానీ ఇక్కడ మాత్రం అసంతృప్తి ఎందుకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. జడ్‌పిటిసి సాయిరాజేశ్వరరావు మాట్లాడుతూ పొదిలికి వాటర్ ట్యాంకర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని హామీ ఇచ్చారు. ఎస్ఎస్‌ట్యాంక్ విషయం కూడా పార్టీలకు అతీతంగా అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రత్నప్రభ, తహాశీల్దార్ విద్యాసాగరుడు, టిడిపి నాయకులు కాటూరి వెంకటనారాయణబాబు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్ ఎంపిపి గుజ్జుల సంజీవరెడ్డి,గ్రామ సర్పంచ్, ఏవో డి శ్రీనివాసులరెడ్డి, ప్రత్యేక అధికారి, అధికారులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీసిన వృద్ధులు

ముండ్లమూరు : తాము పింఛన్‌కు అర్హులం కాదా అని పోలవరం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వృద్ధులు రావెల వెంకటేశ్వర్లు, సుబ్బయ్య గ్రామ సభను అడ్డుకున్నారు. మూడు జన్మభూముల్లో వృద్ధాప్య పింఛన్ కోసం అర్జీ ఇచ్చానని తనకెందుకు పింఛన్ మంజూరు కాలేదని అధికారులను నిలదీశారు. అధికారులు ఇది ఆర్థికపరమైన అంశం కాబట్టి పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. శంకరాపురంలో సర్పంచి కూరపాటి శ్రీను అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ గ్రామ సభలో ఎంపిడిఒ ఎం.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల శ్రమదానం

ప్రజాశక్తి-అద్దంకి రూరల్

సిపిఎం ఆధ్వర్యంలో శింగరకొండపాలెం ఎస్‌టి కాలనీలో బుధవారం శ్రమదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మోండ్రు చిన సుబ్బారావు మాటాడుతూ ఈ నెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో సిపి ఎం 12వ జిల్లా మహాసభలు జరుగుతాయని, వీటిని జయ ప్రదం చేయాలని కోరారు. మహాసభల్లో మూడేళ్ల నుంచి చేస్తున్న పోరాటాలు, ఉద్యమాలు గురించి చర్చిస్తామన్నారు. పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు గారుస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో శింగరకొండపాలెం శాఖ కార్యదర్శి కె.హనుమంతరావు, ప్రమీళ, బి.హనుమంతరావు, కృష్ణ, అంజమ్మ, మంగయ్య పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న సిపిఎం నాయకులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-అద్దంకి

సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసిహెచ్ వీరాంజనేయలు అన్నారు. స్థానిక డిఇ కార్యాలయం వద్ద ఏపి విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక అద్దంకి డివిజన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు బుధవారం ధర్నా చేశారు. కార్యక్రమానికి జి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 27 నుండి సమ్మెలోకి దిగుతామన్నారు. రాష్ట్రం మొత్తం అంధకారంలోకి వెళ్తుందని హెచ్చరించారు. కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేసి నేరుగా జీతాలు ఇవ్వాలని డిమా.ండ్ చేశారు. దశల వారీగా క్రమబద్ధీకరించాలని, మరణించిన వారి కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా, సంస్థలో ఉద్యోగం కల్పించాలని పేర్కొన్నారు. పీస్ రేట్ రద్దు చేయాలని, సర్వీస్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాకు సిఐటియు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు జి.వెంకటరావు, పి.తిరుపతిరెడ్డి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వై.నరేష్, మీటర్ రీడర్స్ నాయకులు కె.రత్నరాజు, ఆనంద్, శ్రీకాంత్, వాసు, టి.శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.



డిఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

కొనసాగిన జన్మభూమి - మాఊరు

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో, 9వ వార్డు పసుమర్తిపాలెం ఎంపిపి స్కూల్‌లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొని వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం 4వ వార్డులో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ పి.దయామణి హాజరై కార్డులను, వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అంజలి, నగరపంచాయతీ అధికారి సిహెచ్.వెంకటేశ్వరరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ కెఎ.రాజు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్ : మండలంలోని శంకవరప్పాడు, చక్రాయపాలెం, గోపాలపురం గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. చక్రాయపాలెంలో డిప్యూటీ డిఇఒ ఎం.సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చక్రాయపాలెంలో 19, గోపాలపుంరలో 14, శంకవరప్పాడులో 25 వచ్చాయని అధికారులు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో 375 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంఇఒ నూనె విజయ్‌కుమార్, ఎఒ రమేష్, పంచాయతీరాజ్ ఎఇ రవిబాబు, ఎఎస్‌ఒ రాజశేఖరరెడ్డి ఆయా శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలోని కశ్యాపురం, బైటమంజులూరు గ్రామాలలో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. కశ్యాపురంలో నిర్వహించిన కార్యక్రమానికి తహశీల్దార్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించగా, బైటమంజులూరు కార్యక్రమానికి ఎంపిడిఒ శ్యాంప్రసాద్ అధ్యక్షత వహించారు. బైటమంజులూరులో 51 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు, 5 రేషన్‌కార్డులు అంజేశారు. కశ్యాపురంలో 23 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో వైద్య అరోగ్యశాఖ అధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న అధికారులు

సంతమాగలూరు : మేజర్ కాలువ చివరి భూములకు తాగునీరు అందించాలని బండివారిపాలెం గ్రామ రైతులు అధికారులను డిమాండ్ చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం గ్రామంలో జరిగింది. అనంతరం ఎంపిపి ఏడుకొండలు, ఎంపిడిఒలు సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి పసుపులేటి అనురాధా, పశువైద్య అధికారి కె.రమేష్‌నాయక్, ఎంపిటిసి చుండి నవనీతం, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండలంలోని రావినూతల, కుర్రవానిపాలెం గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమాల్లో తహశీల్దార్ ఎస్.శివనాగిరెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ , వెలుగు సిసి అరుణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సర్పంచి కోనంకి అంజమ్మ, ఎంపిటిసి ఆర్‌వి రమణ, వైస్ సర్పంచి భాస్కరరావు, కుర్రవానిపాలెం గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో గ్రామ సర్పంచి మోండ్రు పల్లవీరాణి ఇఒఆర్‌డి లక్ష్మీకాంత్, ఎంపిఎం దేవరాజు పాల్గొన్నారు.

అర్జీలు ఇవ్వని ఆ రెండు గ్రామాలు

ఎన్ని అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఉద్దేశంతో గొర్రెపాడు, కొత్తూరు గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలు అర్జీలు ఇవడానికి ముందుకు రాలేదు. దీంతో చేసేదేమి లేక వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలు చదివి వినిపించి జన్మభూమి తంతు ముగించారు. కొత్తూరు గ్రామంలో ఒకే ఒక్క అర్జీ వచ్చింది. కుటుంబ, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం కూడా అర్జీలు రాలేదు. అనంతరం వెలమవారిపాలెంలో జరిగిన గ్రామ సభలో కూడా నాలుగు అర్జీలు మాత్రమే వచ్చాయి. అర్జీలు ఇచ్చినా అవి పరిష్కారమవ్వమనే ఉద్దేశంతోనే ప్రజలు అర్జీలు ఇవ్వలేదని ప్రచారం జరుగుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

\- బల్లికురవ



అదంకి సినిమాలు

సత్యనారాయణ కళామందిర్	- ఎంసిఎ
శ్రీరామా టాకీస్	- టూ కంట్రీస్
విఎన్‌ఎస్	- హలో
మినీ విఎన్‌ఎస్ ఏ/సి	- ఒక్కక్షణం

దర్శి సినిమాలు

వెంకటేశ్వరులో	- హలో
శివశంకర్‌లో	- ఎంసిఎ
శ్రీనివాస్‌లో	- ఆక్సిజన్
భాస్కర్‌లో	- ఒక క్షణం

సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అద్దంకి

ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని చెప్పిన మహా మేధావి సావిత్రిబాయి పూలే అని విజ్ఞాన్ జ్యోతి చంద్రమౌళి అన్నారు. పట్టణంలోని శ్రీ ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 178వ జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భర్త దగ్గర చదువు నేర్చుకొని 20 ఏళ్లకే హెచ్‌ఎంగా నియమితులయ్యారన్నారు.

ఆ రోజుల్లోనే మూఢ విశ్వాసాలపైనా, మతమౌఢ్యాలపైనా ప్రజలకు చైతన్యం కలిగించిందని అన్నారు. సిపిఎం నాయకులు మోండ్రు ఆంజనేయులు మాట్లాడుతూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాసు, ప్రజానాట్యమండలి నాయకులు మోండ్రు చినసుబ్బారావు, ఉపాధ్యాయురాలు వి.మేరీకుమారి, పి.మాధవిలత, ఎస్.లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

దర్శి : సావిత్రీబాయ్ పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు.

స్థానిక అభ్యుదయ మహిళ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య అధ్యక్షతన బుధవారం సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి స్త్రీ చదువుకుని ఆమె బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, యుటిఎఫ్ నాయకులు కాశిం, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, పెంచలయ్య, కోటిరెడ్డి, మల్లేశ్వరి, నాగమణి, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి : ఎంపిపి

ప్రజాశక్తి-దర్శి

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పూసల సంజీవయ్య అన్నారు. మండలంలోని లంకోజనపల్లి, ఎర్ర ఓబనపల్లి, తుమ్మెదలపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో కనీస వేతనాల రాష్ట్ర డైరెక్టర్ శోభారాణి, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎఇ సంగమేశ్వరరెడ్డి, ఎఇలు ప్రసాద్‌రావు, వేణుగోపాల్, శ్రీనివాస్, సర్పంచులు కొరివి కొండమ్మ, రామాజంనేయులు, సత్యనారాయణ, ఎంపిటిసి కె.శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ముండ్లమూరు : మండలంలోని పోలవరం, శంకరాపురం గ్రామాల్లో జన్మభూమి – మాఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. పోలవరం జరిగిన కార్యక్రమానికి సర్పంచి మాలంపాటి మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. జిల్లా జన్మభూమి ప్రత్యేకాధికారి జయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని 133/2, 133/3, 133/4 సర్వేనెంబరులోని 254 మంది ఎస్‌సిలకు ఒక్కొక్కరికీ 2.30 సెంట్లు చొప్పున పట్టాలు పంపిణీ చేశారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.2 లక్షలు అందజేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మందలపు వెంకటరావు, తహశీల్దార్ బి.గంగాధరరావు, ఇఒఆర్‌డి చోడామణి, ఎపిఒ నాగేశ్వరరావు, ఎఇలు వెంకటేశ్వర్లు, హనుమాన్‌బాబు, శ్రీనివాసరావు, డాక్టర్ కమల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కుసుమకుమారి, ఆర్‌ఐ రాఘవరావు, విఆర్‌ఒ హనుమంతరావు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే రైతుల ఆత్మహత్యలు

ప్రజాశక్తి-దర్శి

ప్రస్తుత ప్రభుత్వ హయంలోనే గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహాత్యలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి అన్నారు. జన్మభూమి – మాఊరు సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనడం సరైందికాదన్నారు. గిట్టుబాటు ధరలు లేక, పెట్టుబడులు రాక తమ పంట పోలాల్లోనే రైతులు పురుగు మందులు తాగి ఆత్మహాత్యలు చేసుకోవడం ముఖ్యమంత్రికి తెలియదా అని ఎద్దేవా చేశారు. సమావేశంలో కర్నా పుల్లారెడ్డి, కొడవటి ప్రశాంత్, ఆర్.ఎలిషా, ఎలిషాబాబు, చిలకా యాకోబు, ప్రసాద్, సిహెచ్ రమేష్‌లు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి రేటింగ్

ప్రజాశక్తి-దర్శి

పంచాయతీల అభివృద్ధిని బట్టి ప్రభుత్వం రేటింగ్ ఇస్తుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.రవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ఐదు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల పనితీరును బట్టి రేటింగ్ పద్ధతిని అమలు చేస్తుందన్నారు. అధికారులు అందరు తప్పక హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో అద్దంకి ఎడిఎ మాలకొండారెడ్డి, తహశీల్దార్లు శ్రీనివాసరావు, కృష్ణారావు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, రాజేష్‌బాబు, వెంకటేశ్వర్లు, ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపి కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-బల్లికురవ

స్థానిక విద్యావనరుల కేంద్రంలో జిల్లా కో ఆర్డినేటర్ సుధామాధూరి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఫిజియో థెరపీకి అవసరమైన కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఇందిరా ప్రియదర్శిని అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందలపు వీరాంజనేయులు, ఆదిబాబు, సిఆర్‌టిలు పాల్గొన్నారు.

సమస్యలపై జన్మభూమిలో నిలదీత

- పందువలో రసాభాస
- అరివేముల సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కదిరి
- పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని పందువ, జాళ్లపాలెం గ్రామాలలో బుధవారం ఐదో విడత జన్మభూమి మాఊరు గ్రామసభ నిర్వహించారు. పందువలో జరిగిన జన్మభూమి గ్రామసభ పలు సమస్యలతో దద్దరిల్లింది. మండలానికి ఎన్ని రేషన్ కార్డులు మంజూరయ్యాయి లబ్ధిదారులు జాబితా ఎందుకు గ్రామసభలో చదవడం లేదని ఎంపిపి ముక్కు జయరామిరెడ్డి రెవిన్యూ అధికారులపై మండిపడ్డారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల నమోదుకు మూడు రోజులే సమయం ఉందని ఎంతమందితో దరఖాస్తులు చేయించాలని ఎంఇఒను ప్రశ్నించారు. రైతు నష్టాన్ని ఎవరు తీర్చలేరని పంట నష్టం సర్వేలో తీవ్రంగా నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని జన్మభూమి కమిటీ సభ్యులు శ్యామల కాశిరెడ్డి కోరారు. గ్రామంలో సర్పంచి రహదారుల నిర్వహణ పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థులు సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై సర్పంచ్ వర్గీయులు, గ్రామస్థుల మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. ఒక దశలో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేశారు. గ్రామంలో ఎస్‌సి కాలనీలో సెంటు భూమిలేని నిరుపేదలు ఉన్నారని వారికి సాగుభూమి ఇవ్వాలని నాలుగుసార్లు జరిగిన గ్రామసభల్లో అర్జీలు ఇచ్చిన అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. తమ పొలాలను ఆన్‌లైన్ చేసేందుకు రెవిన్యూ అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని గ్రామస్థులు సభలో ఆరోపించారు. ఇళ్లు, రేషన్‌కార్డులు, ఫించన్‌లు మంజూరు చేయడంలో జన్మభూమి కమిటీలదే పెత్తనం అయిందని ఆరోపించారు. రేషన్ సక్రమంగా ఇవ్వాలని కోరారు. గ్రామంలో పశువైద్యశాల మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇ. చంద్రావతి, ఎంపిడిఒ యజ్ఞేశ్వరరావు, ఇఒపిఆర్‌డి రామమోహన్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు శ్యామల కాశిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, గవదగట్ల పెద మాలకొండయ్య, ఎస్‌ఐ పి. చౌడయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

వెలిగండ్ల : మండలంలోని మొగళ్లూరు గ్రామంలో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బాలికలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, తదితర పోటీలు నిర్వహించారు. మొదటి, రెండు, మూడు బహుమతులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్‌బేగం, విఆర్‌ఒ వెలుగొండయ్య, పంచాయతీ కార్యదర్శి షేక్ మస్తాన్‌షరీఫ్, ఆవుల మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బీమా పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సిఎస్‌పురం

గ్రామాలని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కనిగిరి శాసన సభ్యులు కదిరి బాబూరావు తెలిపారు. మండలంలోని అరివేముల గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొని బుధవారం ప్రసంగించారు. గ్రామాలలో అవసరమైనటువంటి తాగునీరు, అంతర్గత రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. చింతలపాలెం గ్రామంలో రూ.6.40లక్షలతో నిర్మించిన ఆర్‌ఒ ప్లాంట్, రూ.7లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.12లక్షలో సిసిరోడ్లను ఆయన ప్రారంభించారు. ఇంకా అరివేముల పంచాయతీలో మిగిలిపోయిన పనులు అన్నిటిని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయిస్తా మనన్నారు.

పొగాకు బోర్డు ఎఎస్ఆర్ పర్యటన

ప్రజాశక్తి-వెలిగండ్ల

పొగాకు ఆకు పరిపక్వం వచ్చిన తర్వాత మాత్రమే ఆకు రేలుపు చేయాలని కనిగిరి పొగాకు బోర్డు ఎఎస్ఆర్. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వెలిగండ్లలో బుధవారం పొగాకు రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి మాట్లాడారు. బ్యారన్‌కు 800 కర్రలకు మించి లోడ్ చేయవద్దని తెలిపారు. పొగాకేతర పదార్థాలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండెలను 10 రోజులకు ఒకసారి తిరగేయడం వల్ల ఆకులో నాణ్యత పెరుగుతుందన్నారు. రంగును బట్టి గ్రేడింగ్ చేయాలని సూచించారు. ఐటిసి ప్రతినిధి ఎం. వెంకటరావు మాట్లాడుతూ పొగాకులో డ్రైనర్సరీ వాడడం వలన ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందన్నారు. పొగాకు పంట యందు ఆకు రేలుపు, క్యూరింగ్ అనంతరం తీసుకోవల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిసి మేనేజర్ జి. వెంకటరావు, ఐటిసి రిప్రజెంట్ కె. గోపీనాథ్, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

'జన్మభూమి'లో కండువాల లడాయి

ప్రజాశక్తి-టంగుటూరు

జన్మభూమి కార్యక్రమానికి పార్టీ కండువ కప్పుకొని రావడం వివాదమైన ఘటన మండలంలోని వాచేపల్లిపాడు పంచాయతీలో జరిగింది. సర్పంచి లింగంగుంట రవి జన్మభూమి కార్యక్రమానికి వైసిపి కండువా కంపుకొని హాజరయ్యారు. దీంతో ఎంపిడిఒ హనుమంతరావు కండువా తీసి సభకు హాజరుకావాల్సిందిగా పేర్కొన్నారు. అయితే ఎంపిడిఒ తనను ఉద్దేశ్యపూర్వకంగా కించపరిచేలా వ్యవహరించారని సర్పంచి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభలోని ఎంపిపి సమన్వయ పరిచే ప్రయత్నం చేశారు. ఇక సమావేశంలో వివిధ శాఖల పనితీరును సర్పంచ్‌లు ప్రశ్నిస్తుండగా, ఎంపిడిఒ మధ్యలో కలగజేసుకున్నారు. 'జన్మభూమి ఇన్‌చార్జ్‌ని తానేనంటూ సర్పంచ్‌ను మధ్యలోనే నిలువరించారు. దీనిపై సరపంచి స్పందిస్తూ 'కనీసం ప్రగతి నివేధికలు తెలుసుకొనే హక్కుగా కూడా సర్పంచ్‌కు లేదా..? అని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్యను సభ దృష్టికి తెచ్చారు. ఊరచెరువుకు తాగునీరు ఇవ్వాలన్నారు. రోడ్లు అధ్వానంగా మారాయన్నార. ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్ జోక్యం చేసుకుని మాట్లాడుతూ సమస్యలన్ని సకాలంలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్నకానుకలను ఎంపిపి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహాశీల్దార్ ఎం రాజ్యలక్ష్మీ, జన్మభూమి కమిటీ సభ్యులు కామన విజయకుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, ఎపిఎం రాజారావు, ఎపిఒ రాఘవ, హౌసింగ్ జెఇ కోటిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో సిఐటియు నిరసన

ప్రజాశక్తి-కందుకూరు



నిరసన తెలుపుతున్న నాయకులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కందుకూరు విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద బుధవారం కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక పిలుపు మేరకు డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున హాజరై నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కె.రహీం మాట్లాడుతూ తమిళనాడు, తెలంగాణా తరహాలో కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమ బద్ధీకరించాలని కోరారు. సుప్రీం ఉత్తర్వుల ప్రకారం సమానపనికి సమానవేతనం ఇవ్వాలన్నారు. విధి నిర్వహణ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి యుఇఇయు నాయకులు యు.సుధాకరరావు, ఎస్‌డి.నాయబ్‌రసూల్, జిల్లా కార్యదర్శి బిఆర్.కుమార్, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు జగదీష్, వెంకట్,సురేష్, శ్రీను, మస్తాను పాల్గొన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన కరపత్రాలను డిఇకి అందజేశారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళ్లు

ప్రజాశక్తి-కనిగిరిటౌన్



పూలే వేషదారణలో చిన్నారి

మహిళలకు సావిత్రిబాయిపూలే ఆదర్శప్రాయమని బిటిఎ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ఆమెచేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆమె చూపిన బాటలో అందరూ పయనించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

పిసిపల్లి : కెవిపిఎస్ ఆధ్వర్యంలో పిసిపల్లిలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయ్‌పూలే జయంతి సభ నిర్వహించారు. నూకతోటి మాలకొండయ్య ఆధ్వర్యంలో ఆదర్శనగర్ య కాలనీ, ప్రాథమిక పాఠశాలలో సభ జరిగింది. సావిత్రీబాయ్ పూలే చేసిన త్యాగాల గురించి న్యాయవాది పోకూరి కోటయ్య వివరించారు. ప్రధానోపాధ్యాయులు బి. మాలకొండయ్య ప్రసంగించారు. అనంతరం గోపవరపుపల్లి ప్రాథమిక పాఠశాలలో బడుగు జనార్ధన్ పాల్గొని ప్రసంగించారు. సుబ్బరాయుడు, గురవారెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎన్. వేణుగోపాల్, ఎం. గోపి, రాంబాబు, మల్లికార్జు, ఉదయకిరణ్, రాజేశ్వరరావులు పిల్లలకు చాక్లెట్‌లు పంపిణీ చేశారు.

టంగుటూరు : భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీభాయిపూలే అని ప్రధానోపాధ్యాయురాలు గాలి మాణిక్యప్రసాద్ అన్నారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీభాయిపూలే 187వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సావిత్రిబాయి వేషధారణలో విద్యార్థులు తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. కార్యమ్రంలో ఉపాధ్యాయులు పేర్న సన్, సుకన్య, వాసంతి పాల్గొన్నారు.

జన్మభూమికి ఆదరణ శూన్యం

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని బోడవాడ, కంభాలదిన్నె గ్రామాలలో గ్రామసభలు జరిగాయి. ఈ సభలలో ఎఎంసి ఛైర్మన్ దారపునేని చంద్రశేఖర్, తహశీల్దార్ జి. వెంకటేశ్వర్లు, ఎంపిపి ఆవుల నాగేశ్వరరావు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి ప్రజాదరణ తక్కువగా ఉంటోంది.



పిరమిడ్‌తో విద్యార్థులు

సృజనకు పదును

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పిరమిడ్ సోలార్ ప్రాజెక్టును రూపొందించారు. మండలంలోని వల్లూరు పంచాయతీ పరిధిలోనే పేజ్ కళాశాలలో మెకానికల్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు బుధవారం ప్రొఫెసర్ డాక్టర్ సుకుమార్ పువాన్, జ్యోతిప్రకాష్‌బోలే, మాదవశల్వాన్ సహకారంతో ఆర్ గోపి, ఎ నరేంద్రనాథ్, టి సుమంత్, డి సతీష్ అనే విద్యార్థులు పిరమిడ్ సోలార్ ప్రాజెక్టును రూపొందించారు. దీని ద్వారా 'డిజిటల్ వాటర్'ను తయారు చేయవచ్చన్నారు. సౌరశక్తితో ఉప్పునీటిని కూడా తయారు చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణానికి హాని ఉండదన్నారు. తక్కువ ఖర్చుతోనే ఈ ప్రాజెక్టును ఉపయోగించుకోవచ్చన్నారు. ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ మద్దిశెటి శ్రీధర్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నగేష్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సుకుమార్‌పువాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు : సిపిఐ

ప్రజాశక్తి-పామూరు

కార్పొరేట్ సంస్థలకు బిజెపి, టిడిపిలు కొమ్ము కాస్తున్నాయని ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. ఆ పార్టీ నియోజకవర్గ మహాసభ బుధవారం పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో సిపిఐ కార్యాలయం వద్ద ఎస్‌సి మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పాలకులు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోడీ మోసం చేశారన్నారు. మధ్యప్రదేశ్‌లో ఏడుగురు రైతులను పాలకులు కాల్చిచంపి పొట్టన పెట్టుకున్నారన్నారు. వేల కోట్లు ఎగ్గొట్టిన విజయ్ మాల్యా విదేశాలలో విచ్చలవిడిగా తిరుగుతుంటే ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకరమన్నారు. కుంభకోణాలకు పాల్పడిన వారికి పదవులు ఇచ్చి పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతాల్లో రూ.15 లక్షలు జమచేస్తామని మోడీ ప్రజలను మోసం చేశారన్నారు. భవిష్యత్‌లో వామపక్షాల ఐక్యత ద్వారా ప్రజా వ్యతిరేక పోరాటానికి సిద్ధం కానున్నట్లు తెలిపారు. దళితులకు, మైనార్టీలకు అండగా ఉంటామని



మాట్లాడుతున్న రామకృష్ణ

రాబోయే రోజుల్లో కమ్యూనిస్టులదే రాజ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఆర్. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి కె. అరుణ, కార్యవర్గ సభ్యులు మన్నేపల్లి వెంకటనారాయణ, రవీంద్రబాబు, ఆర్. వెంకటరావు, ఎస్‌డి యాసిన్, పెద మస్తాన్, మాలకొండయ్య, పి.మాలకొండయ్య, ఎన్. నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో సమస్యల ఏకరువు

కందుకూరు డివిజన్‌లోని పలు గ్రామాల్లో బుధవారం 'జన్మభూమి- మా ఊరు' సదస్సులు విజయవంతంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సభలకు హాజరుకాగా, ప్రజలు తమ సమస్యలను ఏకరువుపెట్టారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మండలం పాలూరు, దొండపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మైనింగ్ ఎడి రామచంద్ర పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుళ్ళా అనూరాధ, ఎంపిడిఓ జి.హనుమంతరావు, డిటి పీరారెడ్డి, ఎంపిపి సలహాదారు గుళ్ళా శ్రీనివాసరావు, ఎంఇఓ ఎంఎస్.రాంబాబు, నీటి పారుదల శాఖ డిఇ హజరత్తయ్య, సర్పంచ్ వెంకారెడ్డి, టిడిపి నాయకులు ఎంవి.సుబ్బారావు, పొడపాటి శ్రీను, భైరపనేని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని పరకంటపాడు అగ్రహారానికి చెందిన ఎస్‌సి కాలనీకి పైపులైను నిర్మించి తాగునీరు సరఫరా చేయాలని కాలనీవాసులు జన్మభూమి సభలో అధికారులను వేడుకున్నారు. గత సంవత్సర కాలంగా తాగునీరు అందక అల్లాడుతున్నామన్నారు. తాగునీరు కోసం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. తహశీల్దార్ ఇంధిరా దేవి అధ్యక్షతన జన్మభూమి – మా ఊరు సభ బుధవారం జరిగింది. సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ రమేష్‌ను తహశీల్దార్ ఆదేశించారు. దళిత వాడకు శ్మశాన స్థలాన్ని కేటాయించాలని 20 కుటుంబాలకు చెందిన దళితులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎస్‌సి కాలనీకి పక్కా గృహాలు మంజూరు చేయాలని ఐదు కుటుంబాల వారు అర్జీలు సమర్పించారు. నూతన రేషన్‌కార్డుల కోసం నాలుగు అర్జీలు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్‌లైన్ చేయాలని ఒక అర్జీ స్థానికులు సమర్పించారు. 72 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలకు సంబంధించి రూ.76400లు విలువైన చెక్కులను అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. దప్పలంపాడులో జరిగిన సభకు వివిధ సమస్యలపై పది అర్జీలు సమర్పించారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-లింగసముద్రం

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చిన్నపావని గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి– మా ఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సోమశిల జలాలను రాళ్ళపాడు ప్రాజెక్ట్‌కు తీసుకువచ్చి నాలుగు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న కరువును తరిమి కొట్టాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. చింతలదీవి వద్ద ఉన్న సమస్యను పరిష్కరించనున్నట్లు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సోమశిల నీటిని ఉప్పుటేరుకు తీసుకొని ఆ నీటిని చుట్టు పక్కల గ్రామాల్లోని చెరువులు నింపేలా కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయన స్కాలర్‌షిప్‌లను, చంద్రన్న సంక్రాంతికానుకలను లబ్దిదారులకు అందజేశారు. అదే విధంగా పెద్దపవని గ్రామంలో జన్మభూమి కార్యక్రమం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో జరిగింది. లబ్దిదారులకు స్కాలర్‌షిప్‌లను ఉపాదిహామీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగభూషణశర్మ, మండల ప్రత్యేక అధికారి రమేష్, జెడ్పిటిసి సభ్యురాలు ప్రభావతి, మండల టిడిపి అధ్యక్షులు చిట్టాబత్తిన వీరబాబు, ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల గురునాధం, పెద్దపవని సర్పంచ్ నాయబ్‌రసూల్, ఎంపిడిఓ ఎం.మహాలక్ష్మి, డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వరరావు, చిన్నపవని ఎంపిటిసి సభ్యులు ఉమ్మనేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

-ఎమ్మెల్యేకు సమస్యల వెల్లువ

అరివేముల గ్రామంలో నెలకొన్న సమస్యను ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎపిజిబి బ్యాంకు పరిధిలో మైనార్టీలు ఉన్నప్పటికి లోన్లు మంజూరు చేయడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే ముస్లింలకు శ్మశాన వాటిక అవసరమన్నారు. ఏకునాంపురం వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సెల్‌టవర్ ఏర్పాటు చేయాలని పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్థులు తెచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అరివేముల గ్రామంలో చంద్రన్న భీమా కింద రామలక్ష్మీ అనే మహిళకు రూ.2లక్షల మంజూరైన పత్రాన్ని అందచేశారు. 38 మంది విద్యార్థులకు స్కాలరిషిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టి. పెద అల్లూరయ్య, జడ్‌పిటిసి ఎం. డేవిడ్, మండల ప్రత్యేక అధికారి చెంచురామయ్య, ఎంపిడిఒ కట్టాసి శ్రీనివాసులు, ఎపిడి భాస్కర్‌రావు, సిడిపిఒ లక్ష్మీప్రసన్న, ఆర్‌ఐ వెంకటయ్య, మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఎన్‌సి. మాలకొండయ్య, సర్పంచ్ పెనుబాకుల వెంకటయ్య, చీఫ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు చల్లా రాఘవులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండపి

ప్రజా సంక్షేమమే– జన్మభూమి మావూరు ధ్యేయమని ఎఎంసి చైర్మన్ జి.రామయ్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వెన్నూరు, కట్టుబడిపాలెం గ్రామల్లో నిర్వహించిన జన్మభూమి మావూరు గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. పింఛన్లు, మరుగుదొడ్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ఇలా అనేక రకాల పథకాలను పేదల దరి చేర్చి టిడిపి ప్రభుత్వం అపన్న హస్తం అందించిందన్నారు. కొత్తగా మంజూరైన ఈ పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం అంగన్‌వాడీలు చేపట్టిన సామూహిక సీమంతాలలో గర్భిణీకు కానుకలు ఇచ్చారు. వెన్నూరులో వివిధ సమస్యలపై 16 అర్జీలు, కట్టుబడిపాలెంలో పాఠశాలకు వాడుకు నీరు రావడం లేదని ఒక్క అర్జీ అందింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.రత్తమ్మ, ఎంపిడిఓ ఎ.ప్రభాకర్, తహశీల్దారు శ్రీశిల్ప, సిడిపిఒ కె.కృష్ణకుమారి, ఎంపిటిసి కె.అనురాధ, సర్పంచ్ పి.కోటయ్య, మండలస్థాయి అదికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గుడ్లూరులో జన్మభూమి- మా ఊరు గ్రామ సభ



కొండపిలో ఈ పాసుపుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

చంద్రన్న బీమా అందజేత

ప్రజాశక్తి-లింగసముద్రం

చిన్నపవని గ్రామంలో అనారోగ్యంతో షేక్.జానీ (42) ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా ద్వారా రూ.5వేల నగదును కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు, ఎంపిటిసి సభ్యులు ఉమ్మనేని నరసింహారావు చేతుల మీదగా అందజేశారు. మిగిలిన నగదు రూ.1.95లక్షలు త్వరలోనే బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, టిడిపి అధ్యక్షులు చిట్టాబత్తిన వీరబాబు, ఎపిఎం మధుసూధనరావు, ఐకెపి సిసిలు, భీమామిత్ర పాల్గొన్నారు.

పైపులైన్ ఏర్పాటు

ప్రజాశక్తి-లింగసముద్రం

రాళ్ళపాడు ప్రాజెక్ట్ నీటిని చిన్నపవని చెరువుకు తరలించేందుకు సత్యనారాయణపురం రైతులు రహదారి మధ్యలో నుంచి పైపులైన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా చెరువుకు నీటిని మళ్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. కుడికాలువ పరిధిలో అన్నెబోయినపల్లి వద్ద నుంచి జంగాలపల్లి బ్రాంచ్‌కెనాల్ ద్వారా నీటిని మళ్ళిస్తున్నారు. చెరువుకు ప్రస్తుతం నీరొస్తే వేసవిని అదిగమించవచ్చని వారు పేర్కొంటున్నారు.

క్రీడల్లో కస్తూరిభా విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

కందుకూరులో జరిగిన ఆటలపోటీలలో మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థునులు ప్రతిభ కనభరిచారు. 200 మీటర్ల పరుగుపందెంలో బి.మణి తృతీయ స్థానం, హైజంప్ లో డి.ఎస్తేరు నాల్గవ స్థానంలో నిలిచారు. కబడ్డీ విభాగంలో జడా సిరిషా బృందం రన్నర్స్‌గా నిలిచింది. తైక్వాండో విభాగంలో కె.చందన ప్రియ, ఎం.మేఘన ప్రథమ స్థానం, బి.మణి, యు.శృతి ద్వితీయస్థానాల్లో నిలిచారు. అదే విధంగా వివిధ పోటీలలో విద్యార్థునులు ప్రతిభను కనపరిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ప్రత్యేకాధికారిని జాగర్లమూడి గోవర్ధని, ఉపాధ్యాయినిలు బుధవారం అభినందనలు తెలిపారు.

ఉచితంగా స్టడీమెటీరియల్ పంపిణీ

కొండపి : మండలంలోని ఇలవర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థులకు రామకూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు మెటీరీయల్ సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాలు కోరారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీమంతాలు నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు విక్టోరియారాణి తెలిపారు. మండలంలోని నేకునాంపురం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని పి.మైత్రేయి మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా ఆస్పత్రికి వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. పౌష్టికాహారం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బండారు మాధవి, సర్పంచ్ కంచర్ల ప్రకాశరావు, ఎండిఓ విజయశేఖర్, ఆర్‌ఐ ఎం.సలోమీ, వెలుగు ఎపిఎం వంకాయలపాటి లాజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.రాధ, ఎల్.భారతి తదితరులు పాల్గొన్నారు..

సావిత్రిబాయ్‌కు ఘన నివాళి

ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి

ప్రజాశక్తి-లింగసముద్రం

సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకను పెద్దపవని, లింగసముద్రలలోని జిల్లా పరిషత్ హైస్కూళ్లతో పాటు బిటిఎ ఆధ్వర్యంలో కెజిబివి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో పురుషులతో సమానంగా అవకాశాలు చేజిక్కించుకున్నప్పుడు ఈ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికీ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. లింగసముద్రం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్‌ఆర్‌ఐ కొప్పనాధం వెంకటేశ్వరరావు 10వ తరగతి పరీక్షల్లో మంచిఫలితాలు సాదించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. సుమారు 40దేశాల్లో ఆతిథ్య ఉపన్యాసం ఇచ్చి అమెరికా విద్యా విధానం గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో లింగసముద్రం సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, పి.దామోదర్, వైసి బ్రహ్మయ్య, బిటిఎ మండల అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మాధవరావు, జిల్లా కౌన్సిలర్ రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కొండపి : స్త్రీ విమోచన తొలి కిరణం సావిత్రిబాయిపూలే అని బిటిఎ రాష్ట్ర కౌన్సిలర్ నూకతోటి ప్రసాద్ అన్నారు. బుదవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బిటిఎ కొండపి జోన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే పేరు చెప్పకుండా స్త్రీ విమోచన ఉద్యమాల గురించి చెప్పుకోలేమన్నారు. బిటిఎ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల మాధవరావు మాట్లాడుతూ బారతదేశంలో బాలికలకు 'అ,ఆ'లు దిద్దించిన దార్శనికురాలు సావిత్రిభాయ్ పూలే అన్నారు. ముందుగా సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిటిఎ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ప్రధానోపాద్యాయులు శ్రీనివాసులు, ఇలవర ప్రధానోపాద్యాయులు అనుపమ, బిటిఎ పధాన కార్యదర్శి ఏల్చూరు మాదవరావు, కొండపి జోన్ నాయకులు అంబూరి సుబ్రమణ్యం , దున్నా విరాట్‌బాబు, ఉపాద్యయునులు శ్రావణి, శ్రీదేవి, తదితరలు పాల్గొన్నారు.



సావిత్రిబాయ్ పూలేకు నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.లెనినా అధ్యక్షతన రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రీబాయ్ పూలే చిత్రపటానికి కందుకూరు జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్యామలకుమారి, డి.అనూరాధ పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే భార్య సామాజిక రుగ్మతులను రూపుమాపుటలో యనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిహెచ్.పద్మజ, కెవిఎస్‌ఆర్ పద్మకిషోర్, జి.సుబ్బరత్నం, డి.సాయినారాయణమ్మ, కె.విజయలక్ష్మి. వి.ఉషశ్రీ, కెజిబివి ఎస్‌ఓ వి.స్వాతి, ఎం.రాధ తదితరులు మాట్లాడారు.

కొండముడుసుపాలెంలో

కందుకూరు మండలం కొండముడుసుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయశేఖర్, పి.వెంకట్రావు, కెవి.సుజాత, ఎస్‌కె.సుల్తాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన సావిత్రీబాయ్ పూలే జయంతి వేడుకలు హెచ్‌ఎం డి.అనూరాధ సావిత్రిభాయ్ పూలేకు నివాళ్లు అర్పించారు.

గ్రామాల్లో 'జన్మభూమి – మాఊరు'

ప్రజాశక్తి-గిద్దలూరు

మండల పరిధిలోని పొదలకుంట్లపల్లె గ్రామంలో ఎంపిడిఓ ఎ.రాజశేఖర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. వంటలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాధవిలత, ఎంపిపి కడప వంశీధర్‌రెడ్డి, జన్మభూమి ప్రత్యేక అధికారి ఎం.నాగార్జునసాగర్, గ్రామసర్పంచి రూతమ్మ, ఎంపిడిఓ జె.రాజశేఖర్, ఎంఇఓ జింకా వెంకటేశ్వర్లు, ఉద్యానవనశాఖ అధికారి ప్రత్యూష, పంచాయతీరాజ్ ఎఇ, తహశీల్దారు పి.ఖాదర్‌వలి, పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



కొమరోలులో మాట్లాడుతున్న ఎంపిపి

జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని 12వ వార్డులో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు సౌత్‌ముస్లిం వీధిలో కుళాయిల ద్వారా నీరు రావడం తెలిపారు. ఫలితంగా తాము ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసినా ఆ నీటిని పట్టుకునేందుకు వికలాంగులు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించకుంటే ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఎఇ సాంబిరెడ్డి మాట్లాడుతూ రూ.6కోట్లతో గుండ్లమోటు ప్రాజెక్టు వద్ద బోర్లు వేసి పైపులైన్ల ద్వారా గిద్దలూరుకు నీరు సరఫరా చేసేందుకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో స్పెషల్ ఆఫీసర్, డిఎఫ్ఓ ఖాదర్‌బాషా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి.కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొమరోలు : జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సూరవారిపల్లి, బాదినేనిపల్లి గ్రామాల్లో ఎంపిపి కామూరి అమూల్య అధ్యక్షతన బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు, లబ్ధిదారులు రేషన్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దొనపాటి చిన్నఆంజనేయులు, సర్పంచులు బోయిళ్ళ సుమిత్ర, కిలారు లక్ష్మమ్మ, ఎఓ జెక్కం మెర్సీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గిద్దలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

రాచర్ల : మండల పరిధిలోని గుడిమెట్ట గ్రామంలో బుధవారం జన్మభూమి–మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తాము రేషన్ కార్డుల కోసం అనేక సార్లు దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు తమ రేషన్‌కార్డులు ఎందుకు మంజూరు చేయరని అధికారులను నిలదీశారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సయ్యద్ మస్తాన్‌వలి, ఎంపిపి ఆర్.లక్ష్మీదేవి, తహశీల్దారు ఎలిజబెత్‌రాణి, వైద్యాధికారి డాక్టర్ రవీంద్రకుమార్, ఎపిఓ మహాలక్ష్మి పంచాయతీ రాజ్ ఎఇ, హౌసింగ్ ఎఇ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

ప్రజాశక్తి-రాచర్ల

యోగాతో ఏకాగ్రత పెరుగుతుందని ఎన్‌ఫోర్సుమెంట్ డిటీ శ్రీనివాస గురూజీ తెలిపారు. స్థానిక స్పందన పాఠశాలలో ధ్యానం, యోగాపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం సమయంలో కొద్దిసేపు యోగా చేయాలన్నారు. ఫలితంగా చేసే పనిలో ఏకాగ్రత పెంచుకొని మంచి ఫలితాన్ని సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన పాఠశాల కరస్పాండెంట్ పేర్ల పరమేశ్వరరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరాఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఇ ముత్యాల నాయుడు తెలిపారు. అందులో భాగంగా కొమరోలు, సూరవారిపల్లి, బాదినేనిపల్లి, చింతలపల్లి పంచాయతీ పరిధిలోని 30 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-కంభం

పట్టణంలోని అంకాలమ్మ తిప్ప వీధిలోనున్న పంచాయతీ స్థలాన్ని కాపాడి కాపు సామాజిక భవనం కోసం కేటాయించాలని కోరుతూ ఆలిండియా కాపు ఫెడరేషన్ నాయకులు కంభం సర్పంచి స్టార్ బాషాకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బివి.రంగారావు, కాపు ఫెడరేషన్ ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షులు పులి భాస్కర్‌రావు, కార్యదర్శి గోపిశెట్టి శ్రీనివాసులు, ఆ సంఘ నాయకులు డి.నాగేంద్రుడు, క్రిష్ణమోహన్, నంద్యాల మనోహర్, పార్శ శంకర్, తురిమిళ్ళ సర్పంచి నారిశెట్టి వీరమ్మ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు గంగారపు ఓబయ్య, నీటి సంఘట అధ్యక్షులు శ్రీపతి, బాలకోటయ్య, విని యోగదారుల సంఘం అధ్యక్షులు ఓవి.నరసింహారావు, తోటా శ్రీను, రామక్రిష్ణ పాల్గొన్నారు

'ఆనందలహరి' ప్రారంభం

కంభం : మండల పరిధిలోని జంగంగుంట్ల ఎంపిపిఎస్(ఎటిఆర్)లో ఆనంద లహరి అభ్యాసనను జడ్‌పిటిసి జాకీర్ హుస్సేన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ సిహెచ్.మాధవక్రిష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, సర్పంచి శ్రీరాం చెన్నయ్య, ఎంపిటిసి కొప్పుల రామాంజనేయరెడ్డి, సిఆర్‌పి రవీంద్రానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-రాచర్ల

మండల పరిధిలోని గుడిమెట్ట గ్రామానికి ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా డంపింగ్‌యార్డు మంజూరైంది. అందులో భాగంగా డంపింగ్‌యార్డుకు అవసరమైన స్థలాన్ని ఎంపిడిఓ సయ్యద్ మస్తాన్‌వలి బుధవారం పరిశీలిచారు. గ్రామంలోని 257 సర్వే నెంబరులో ఎకరం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే డంపింగ్‌యార్డు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ మహాలక్ష్మి, సర్పంచి మదిరె చంద్రశేఖర్‌రెడ్డి, సర్వేయర్ రాజేంద్రప్రసాద్, ఇసి తమిమ్, టిఎ సత్తిబాబు, ఫీల్డ్‌అసిస్టెంట్ పాల్గొన్నారు.



స్థల పరిశీలనలో అధికారులు

'శ్రీసాధన' విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం : ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రతిష్టాత్మకమైన టాటా కన్సల్టెనీ సర్వీస్ (టిసిఎస్) కంపెనీ ఆధ్వర్యంలో సైన్స్ విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించి ఎంపిక చేసే సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్ ప్రాక్టీస్ మైక్రో డిగ్రీ ఆన్‌లైన్ పరీక్షలో శ్రీసాధన డిగ్రీ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ం మైక్రోడిగ్రీలో ఉత్తీర్ణులైన వారు ప్రాథమికంగా రాత పరీక్ష మినహాయింపు పొందుతారని, మూడేళ్ల వరకు చెల్లుబాటు అయ్యే ఈ ధృవపత్రంలో ఐటి ఉద్యోగాలకు నేరుగా ముఖాముఖి పరీక్షలకు హాజరు కావచ్చని శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ బుధవారం తెలిపారు. దేశంలోనే తొలిసారిగా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం జరిగిన టిసిఎస్ వారి ఎంపిక ప్రక్రియలో 50 మంది విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షలకు హాజరు కాగా వారిలో 15 మంది ఉత్తీర్ణులు కావడం పశ్చిమ ప్రకాశం యువత ప్రతిభకు నిదర్శనమని ఆ కళాశాల డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆవిద్యార్థులను కళాశాల డైరెక్టర్లు జిఎల్.రమేష్‌బాబు, విఆర్‌కె.ప్రసాద్, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, కరస్పాండెంట్ డి.రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డి. రాజగోపాల్‌రెడ్డి, నైపుణ్యాల శిక్షణ విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్, అధ్యాపకులు ఎం.రాఘవ, ఎం.శేషుకుమార్, పి.శ్రీధర్ కుమార్, ఎం.రాజగోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.



శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు

ముస్లిముల శాంతియుత ప్రదర్శన

మార్కాపురం : రాజమండ్రిలోని నూరాని మజీద్‌లో గత డిసెంబర్ 28న కొందరు దుండగులు ప్రవేశించి మహ్మద్ ఫారూక్ అనే వ్యక్తిని అతి కిరాతంగా హత్యచేశారు. మస్‌జీద్‌లోని సామగ్రిని ధ్వంసం చేసి, ఖురాన్ గ్రంథ పత్రాలను కాల్చివేశారు. ఈ చర్యలను ఖండిస్తూ మజ్లిసుల్ ఉలమ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాది సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లా డుతూ ఇటీవల కాలంలో దేశంలో ముస్లింలు, దళితులకు భద్రత లేకుండా పోయిందని వాపోయారు. సిపిఎం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మహ్మద్ ఫారుక్‌ను కిరాతంగా హతమార్చడం క్షమించరాని నేరమన్నారు. సిపిఎం మార్కాపురం ఏరియా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ మత ఛాందస వాదులు అమాయకుడైన వృద్ధుని హత్య చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. సిపిఐ మార్కాపురం నియోజకవర్గ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ హత్య చేయబడిన వారు ముస్లిమా..? లేక హిందువా అనేది ప్రశ్నకాదన్నారు. అతను ఒక వ్యక్తిగా స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు. వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మీర్జా షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ మౌజన్‌ను హతమార్చడాన్ని ప్రభుత్వం ఖండించకపోవడం హేయమైన చర్యే అన్నారు. అనంతరం దాడికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని కోరుతూ ఆర్‌డిఓ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాజ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌలాలి, సిపిఎం నాయకులు డికెఎం.రఫి, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ కాశిం, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ షేక్.షెక్షావలి, మీర్జా బర్కత్‌అలిబేగ్, షేక్ బాదుల్లా, సయ్యద్ గపూర్, మాజీ కౌన్సిలర్ మయూరి కాశిం, పఠాన్ అమీరుల్లాఖాన్, ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్.అబ్దుల్ రజాక్, జమాఅతే ఇస్లామిక్ హింద్ అధ్యక్షులు అస్రఫ్‌అలీ, ఎఎంసి మాజీ డైరెక్టర్ మొగల్ ఫిదా హుస్సేన్‌బేగ్, మాజీ కౌన్సిలర్ మొగల్ ఫరాతుల్లా బేగ్, జామీయా మజీద్ ముత్తవల్లి మీర్జా ఖలీలుల్లాభేగ్, జిలానీబేగ్, సయ్యద్ నాయబ్ రసూల్, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు ఎంఆర్‌కె.బాషా, జనసేన పార్టీ నాయకులు సయ్యద్ షాదీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖాలీద్, ఎంఐఎం నాయకులు పఠాన్ హర్షత్‌ఖాన్, రసూల్, అజీమ్, నూర్, ఆషిఫ్, హీమామ్‌లు, మౌజన్లు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న ముస్లిం సోదరులు

ఎంఆర్‌పిఎస్ నాయకుల దీక్ష

ప్రజాశక్తి-పెద్దారవీడు

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్‌జంక్షన్(కుంట)లో బుధవారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు మాదిగల పట్ల చిన్నచూపు చూస్తున్నాయన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు. మందా కృష్ణమాదిగపై బనాయించిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకాళ్ళ శ్రీనివాస మాదిగ, ఉప్పలపాటి నాగయ్య మాదిగ, జడ్డా అబ్రహం మాదిగ, వేశపోగు జాషువా మాదిగ, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో బుధవారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ షేక్ రమిజాభాను, డిప్యూటీ తహశీల్దారు వేణుగోపాల్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ హారతి, అంగన్‌వాడీలు సుబ్బమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నారు



గిద్దలూరులో సినిమాలు

శ్రీవెంకటేశ్వర - ఎంసిఎ
కృష్ణ - హలో
నటరాజ్ - ఇడియట్
శ్రీనివాస - జాలియట్ లవర్ ఆఫ్

ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని బిసి బాలుర వసతి గృహానికి అవసరమైన నాలుగు ఫ్యాన్లను బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పివి.కృష్ణారావు బుధవారం అందజేశారు. వసతిగృహ సంక్షేమాధికారి ఎం.శ్రీశైలంరెడ్డికి ఈ ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశ్వర్లు, కె.లక్ష్మణ్, టైలర్ ఆది, తలమంచి మధు, ఎం.చిన్నయ్య, తలమంచి లోకేష్, షేక్ దీనావలి, బేతంశెట్టి అనిల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలో విద్యుత్ కేబుల్ లైన్ నిర్మాణంలో భాగంగా ఆర్‌టిసి ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న విద్యుత్ ఎడిఇ ఎస్.బాల అంకయ్య బుధవారం తెలిపారు. పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీ, కాలేజి రోడ్డు, శివాలయం వీధి, కోనేటి వీధి, తూర్పువీధి, నాయుడు బజారు, ఆర్‌టిఓ ఆఫీసు ఏరియా, కమలా వెడ్డింగ్ మాల్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాయీ బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలు

ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-మార్కాపురం

బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు అందుకోవడం నాయీ బ్రాహ్మణులకు కష్టతరమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్తించారని, అందుకోసం నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, నాయీ బ్రాహ్మ ణులకు ప్రత్యేకంగా సబ్సిడీ రుణాలు విరివిగా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. తమ ఫెడరేషన్ ద్వారా ఈ ఏడాది రూ. 160 కోట్ల రుణాలు అందజేస్తామన్నారు. అందులో బ్యాంకు వాటా రూ. 80 కోట్లు అని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15కు తగ్గకుండా నాయీ బ్రాహ్మణులు సొసైటీలుగా ఏర్పడాలన్నారు. ఒక్కో సొసైటీకి రూ. లక్ష రుణం ఇస్తారన్నారు. సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 23 రోజుల్లో గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. చేతివృత్తులు, కులవృత్తులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. ఈ



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

సమావేశంలో మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ చెప్పల్లి ఆంజనేయులు, నాయీ బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కాకర్ల చెన్నకేశవ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వర్లు, మార్కాపురం పట్టణ అధ్యక్షుడు దూపాటి యల్లమంద, శ్రీమార్కెండేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త తరిగొప్పుల రామయ్య, రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి పాలెం చెంచయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా గ్రామసభలు

ప్రజాశక్తి-మార్కాపురం

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 4, 5, 6, 7వ వార్డుల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఆ సభకులకు ఆయా వార్డుల కౌన్సిలర్లు షేక్ ఇస్మాయిల్, చిర్లంచెర్ల లీలావతి, వక్కలగడ్డ మల్లికార్జునరావు, కనిగిరి బాలవెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జన్మభూమి ప్రత్యేక అధికారి బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక ఇప్పటి వరకు రూ. 4 కోట్ల వ్యయంతో మున్సిపాలిటీలో సిమెంటు రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, జన్మభూమి గ్రామ సభల పరిశీలకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, మున్సిపల్ మాజీ చైర్మన్ జక్కా లక్ష్మీప్రకాశరావు, షేక్ షెక్షావలి, షేక్ బాదుల్లా, సయ్యద్ గఫార్, మయూర్ ఖాశిం, అర్బన్ సిడిపిఓ జి.లక్ష్మిదేవి, సూపర్‌వైజర్ షేక్ నీలోఫర్ భేగం, విఆర్‌ఓలు చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, దండా వెంకటరమణారెడ్డి, వి.రామకోటేశ్వరరావు, డి.గాలీబ్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గంటవానిపల్లి, యడవల్లి పంచాయతీల్లో సర్పంచులు కాశీనాయక్, లూకయ్య ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ జయచంద్రారెడ్డి, ఎంపిపి వేదాంత ప్రభాకర్ మాట్లాడారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుక, నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



మార్కాపురంలో రేషన్ కార్డులు అందజేస్తున్న రాధిక

ఎంపిడిఓ బి.శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దారు వేణుగోపాల్, ఎంఇఓ మస్తాన్‌నాయక్, విద్యుత్ ఎఇ సురేష్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ భ్రమరాంభ, వ్యవసాయశాఖ అధికారి వసంతరావు, పశువైద్యులు డాక్టర్ నందన, ఎపిఓ అన్నపూర్ణ, హౌసింగ్ ఎఇ సావిత్రిబాయి, ఇఓఆర్‌డి సుదర్శనం, డాక్టర్ సూర్యప్రకాష్, విఆర్ఓ గాలెయ్య, ఐటిడిఏ ఎపిఎం సైమన్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మురారిపల్లి, గోళ్లవిడిపి గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. మురారిపల్లిలో ఆగ్రామ సర్పంచి ఒంటేరు పెద్ద రాజయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఆంజనేయులు, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, తహశీల్దారు రత్నకుమారి, జన్మభూమి కమిటీ సభ్యుడు నారాయణరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి కృష్ణానాయక్ పాల్గొన్నారు.

గోళ్లవిడిపి గ్రామంలో సర్పంచి ఆవులయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హనుమంతరావు, లక్ష్మయ్య, ఎపిఓ ఆకుల సాంబశివయ్య, ఎపిఎం సాగర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎపిఓ బాలాజీ గంగాధర్, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సుబ్బమ్మ, ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ శ్రీను నాయక్, పంచాయతీ కార్యదర్శి ఎలకా శ్రీను పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని టివి ద్వారా ప్రజలు వీక్షించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో విఆర్ఓ షేక్ బడేసాహెబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సొరకాయల మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి తిరుపతయ్య, విఆర్ఓ నాగేశ్వరరావు, వార్డు మెంబర్ గోరంట్ల మస్తాన్ పాల్గొన్నారు.

తర్లుపాడు : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొల్లపల్లి, మీర్జపేట గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పులివేముల ఏసుదాసు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక ఆఫీసర్ బి.రామకుమార్, తాడివారిపల్లి ఎస్ఐ టి.లక్ష్మారెడ్డి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పాకాల కొండయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ కెఐ.సుదర్శన్‌రాజు, ఎంపిడిఓ పి.శ్రీకృష్ణ, తహశీల్దారు బివి.భాస్కర్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు, మీర్జపేట ఉప సర్పంచి ఎం.చెన్నకృష్ణమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టినట్లు తహశీల్దారు పి.ఉమారాణి తెలిపారు. మండలంలోని కె.కొత్తపల్లిలో ఆ గ్రామ సర్పంచి మట్టం రమాదేవి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. అదేవిధంగా కోలభీమునిపాడు గ్రామం లోనూ జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి నాగేశ్వరరావు, ఆర్ఐ సుబ్రమణ్యం, విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : మండల పరిధిలోని సుంకేసులు, పుచ్చకాయలపల్లి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు సర్పంచులు అనుమల వెంకటరమణ, మారంరెడ్డి లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రమణారావు, ఎంఇఓ సిహెచ్‌పి.వెంకటరెడ్డి, ఆర్ఐ భ్రమరాంభ, సర్వేయర్ గురవయ్య, విఆర్ఓ ఎస్‌డి.కాశింపీరా, పంచాయతీ కార్యదర్శి ఎన్.శివశంకర్‌రెడ్డి, ఎఇఓ బుజ్జిబాయి, సిడిపిఓ ఎస్‌కె.రమిజాభాను, పశువైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్, ఎపిఓ సుజాత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మండల పరిధిలోని జి.ఉమ్మడివరం, డివిఎన్.కాలనీ, ముడివేముల గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు మాట్లాడుతూ పేదల అభివృద్ధే లక్ష్యంగా తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తెల్లమేకల ప్రసాద్, బాల ఏసు, పల్లె సుదర్శనం, మాజీ ఎంపిపి ఎన్.జయప్రకాష్, దేవినేని చలమయ్య, ఆళ్ళ నాసర్‌రెడ్డి, వంకాయలపాటి ఆంజనేయులు పాల్గొన్నారు.



పెద్దారవీడు లో ఉపకార వేతనాలు అందజేత



మార్కాపురంలో సినిమాలు

శ్రీవిశ్వేశ్వర	.... టెన్
శ్రీజగదీశ్వరి	.... జవాన్
శ్రీసాయిబాలాజీ	... ఆక్సిజన్
శ్రీశ్రీనివాస	.... సప్తగిరి ఎల్ఎల్‌బి
శ్రీవిజయా	...... ఉన్నది ఒకటే జిందగీ
శ్రీరాధాకృష్ణ	.... గృహం

'వైపాలెం' వార్తలు

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని వేగినాటి కోటయ్య నగర్‌లోనున్న ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా తహశీల్దారు రత్నకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆ పాఠశాలకు షారోన్ డిఇడి కళాశాలలో టిటిసి చదువుతున్న జె. దుర్గాభవాని, అంజలిదేవి, అంజనీ కుమారి, ఆదెమ్మ, ఎంసిహెచ్. పోతురాజు అనే విద్యార్థులు నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు, గ్లాసులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఆంజనేయులు, ఆర్ఐ భట్టు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బ్రహ్మయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఎంకె. బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

5న చలో విజయవాడ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని కోరుతూ ఈ నెల5న చలో వియవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వేముల రాము తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడలోని వడ్డెర సంఘం కార్యాలయంలో వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చే విషయంపై చర్చాగోష్ఠి జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం అందజేస్తారని తెలిపారు.

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో త్రిపురాంతకంలో గత జులై 24 నుంచి ఆగష్టు 9 వరకు 450 మంది భవన నిర్మాణ కార్మికులకు సాంకేతిక పరిజ్ఞానం కల్పించుటకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాసరి మల్లికార్జున, నియోజకవర్గ అధ్యక్షుడు యోగయ్య తెలిపారు. శిక్షణ తరగతుల సమయంలో స్టై ఫండ్ మంజూరు చేస్తామని చెప్పిన అధికారులు శిక్షణ పూర్తై నాలుగు నెలలు గడిచినా నేటికి మంజూరు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్టై ఫండ్ మంజూరు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దారు రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు టిసిహెచ్.చెన్నయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కెవి.కృష్ణగౌడ్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-పెద్దారవీడు

స్థానిక గ్రంథాలయాలనికి వచ్చి పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులకు గ్రంథపాలకుడు దొండపాటి వెంకట సుబ్బారెడ్డి బుధవారం బహుమతులను అందజేశారు. పెద్దారవీడు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏరువ వెంకటరామిరెడ్డి, ఎంపిపి స్కూల్ ప్రధానోపా ధ్యాయులు బి.శ్రీరాములు చేతుల మీదుగా ఈ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-తర్లుపాడు

చంద్రన్న బీమా పథకం ప్రజలకు వరమని ఎంపిటిసి ఎస్‌కె.అక్బర్‌అలీ అన్నారు. సయ్యద్ చిన్నమౌలాలి అనే వ్యక్తి మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన చంద్రన్న బీమా పథకంలో సభ్యుడు. దీంతో మృతుడు మట్టిఖర్చుల రూ. 5వేల నగదును చిన్నమౌలాలి కుటుంబ సభ్యులకు ఎంపిటిసి అక్బర్‌అలీ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీమామిత్ర భ్యాలరాణి, విఓ సయ్యద్ పీరాబి పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై ఏది?

మాజీ ఎంఎల్‌ఎసి కెఎస్ లక్ష్మణరావు - చీరాలలో ఉత్సాహంగా ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ జిల్లా 40వ మహాసభలు

ప్రజాశక్తి-చీరాల

కార్పొరేట్ సంస్థలపై ఉన్న శ్రద్ధ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలపై ఎక్కడ ఉందో చెప్పాలని మాజీ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా 40వ మహాసభలు సందర్భంగా ఆంధ్రరత్న దుగిరాల గోపాలకృష్ణయ్య పార్కు వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దీనికి ముందు మహాసభల సందర్భంగా విద్యార్థులు మహా ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు జిల్లా నలుమూలల నుండి మహాసభలకు హాజరైన ప్రతినిధులతో రైల్వే స్టేషన్ నుండి మున్సిపల్ కార్యాలయం, ముంతావారి సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకున్నారు. డప్పు వాయిద్యాలతో విద్యార్థులు ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై నినాదాలు చేశారు. ప్రదర్శన అగ్రభాగాన మాజీ ఎంఎల్‌ఎసి కెఎస్ లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వినోద్, సిహెచ్ సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో 21 జాతీయ విద్యా సంస్థలు నెలకొల్పాల్సి ఉండగా ఒక్కటి కూడా అమలు జరగలేదన్నారు. అమరావతిలో ప్రైవేటు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు నిర్మించుకునేందుకు వందల ఎకరాల భూమిని కారుచౌకగా ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు సెంటు భూమి కేటాయించలేదంటే పేదలు, రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థమవుతోందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా 300 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని చెప్పారు. 1991 వరకు విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. 1991 నుండి నూతన ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో పాలక ప్రభుత్వాలు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల అభివృద్ధి కోసమే పనిచేశాయన్నారు. చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ సంస్థల్లో వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం నోరు మెదపడంలేదన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన ప్రకాశం జిల్లా విద్యారంగంలోనూ వెనుకబాటుకు గురైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఒక్కొక్క విశ్వవిద్యాలయం ఉండగా ఒక్క ప్రకాశం జిల్లాకు మాత్రమే ఒక్కటి కూడా విశ్వవిద్యాలయం లేదని చెప్పారు. విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే రిజర్వేషన్లు అమలు అవుతాయని, పేద విద్యార్థులకు చదువులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో అధ్యాపక పోస్టులు నియామకం చేయకపోవడం వల్లే ఒకప్పుడు వేల మంది విద్యార్థులకు చదువులు నేర్పిన విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల వంటి అనేక విద్యాసంస్థలు విద్యార్థులు లేక అధ్యాపకుల కొరతతో ఉన్నాయన్నారు. బిటెక్ చదివిన విద్యార్థులు కానిస్టేబుల్ పోస్టుల కోసం వెళ్తున్నారంటే నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలపై చట్టసభల్లో పిడిఎఫ్, ఎంఎల్‌సిలు మద్దతుగా మాట్లాడుతున్నట్లు చెప్పారు.



బహిరంగ సభకు హాజరైన విద్యార్థులు

ఉపాధి చూపే పరిశ్రమలు నెలకొల్పాలి: జివి కొండారెడ్డి

జిల్లాలో ఉన్న వనరుల ఆధారంగా ఉపాధి చూపే పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి జివి కొండారెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా దర్శిలో జరిగిన జన్మభూమి సభకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు మంజూరైన విశ్వవిద్యాలయం ప్రస్తావన చేయకుండా కొత్తగా వెటర్నరీ, మైనింగ్, వ్యవసాయ యూనివర్సిటీలు జిల్లాకు మంజూరు చేస్తామని చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అని ప్రశ్నించారు. 100 ఎకరాల స్థలం ఉండి ప్రస్తుతం పిజి సెంటర్‌గా ఉన్న ఒంగోలు యూనివర్సిటీ నిర్మాణంపై ఎందుకని శ్రద్ధ చూపడంలేదని ప్రశ్నించారు. 2005లో మంజూరైన అబ్దుల్ కలాం ఐఐఐటి సంస్థ, ఆఫీసును ఒంగోలులో నిర్వహిస్తూ తరగతులు మాత్రం ఇడుపులపాయలో నిర్వహిస్తున్నారని అన్నారు. పదేళ్లు గడిచినా ట్రిపుల్‌ఐటికి సొంత భవనం ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఒంగోలు రిమ్స్ కళాశాలకు నేటికీ మౌలిక వసతులు కల్పించలేదన్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి లేకపోవడం వల్ల ఒంగోలులో ఎంబిబిఎస్ చదివిన విద్యార్థులు పిజి చదవడానికి ఒక సంవత్సర కాలం కోల్పోయారని చెప్పారు. ప్రభుత్వ విద్యా రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొన్నది అన్నారు. జిల్లాలో కరువు తాండవిస్తున్న మండలాల్లో విద్యారంగ అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించడంలేదన్నారు. కొత్తగా ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొల్పకపోగా ఉన్న హాస్టల్స్‌ను, పాఠశాలలను మూసివేసి పేదలను చదువులకు దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. సభకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ అధ్యక్షత వహించారు. సభలో విద్యావికాస వేదిక జిల్లా కన్వీనర్ తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఆదిత్య, ఎస్ఎఫ్ఐ బాలికల విభాగం జిల్లా కన్వీనర్ ఎస్ సాయివెన్నెల, జిల్లా ఉపాధ్యక్షులు పి విజయ్, ఎస్ ఓబుల్‌రెడ్డి, పి చంద్రశేఖర్, ఎం రవి, ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి ఎన్.బాబూరావు పాల్గొన్నారు.





రాజధాని నిర్మాణం అంటే బాహుబలి సెట్టింగ్ కాదు

రాజధాని నిర్మాణం అంటే బాహుబలి సెట్టింగ్‌లు కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యారంగానికి కేటాయించిన నిధులను రాజధాని నిర్మాణం పేరుతో బాహుబలి సెట్టింగ్‌లు వేసేందుకు రాజమౌళికి మళ్లించడం మానుకోవాలని చంద్రబాబును హెచ్చరించారు. రాష్ట్రంలో పేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ పేదలను చదువులకు దూరం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందని చెబుతూ పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌కు కూడా నిధులు లేవంటున్న చంద్రబాబు ఇప్పట్లో పూర్తి చేయలేని పోలవరం ప్రాజెక్టుకు వేల కోట్లు నిధులు ఎక్కడ నుండి తెచ్చియిస్తున్నారని ప్రశ్నించారు. మహా సభలకు ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌జె బాపనమ్మ రంగనాయకులు కళ్యాణమండపంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ప్రారంభించారు. ప్రారంభ సభలో సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పొగడదండ రవికుమార్, శ్రీగౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కె వెంకట్రావు, కామాక్షీ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఎస్ఎఫ్ఐ బాలికల కన్వీనర్ ఎస్ సాయివెన్నెల, చీరాల డివిజన్ కార్యదర్శి జి ఆదిత్య, జిల్లా ఉపాధ్యక్షులు కె చిన్నపరెడ్డి, యుటిఎఫ్ నాయకులు గవిని నాగేశ్వరరావు, జెవివి నాయకులు డి నారపరెడ్డి, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పి సాయిరాం పాల్గొన్నారు.

తాగునీటి భద్రతకు

రూ.2024 కోట్లతో ప్రతిపాదనలు

ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్ వి.వినయ్ చంద్



ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ప్రతి ఒక్కరికి తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం 2024 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం కలెక్టర్ వి.వినయ్ చంద్ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి తాగునీటి ప్రతిపాదనలపై నియోజకవర్గాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రతి ఒక్కరికి రోజుకి 70 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలని సంకల్పించిందన్నారు. ఇందుకోసం ప్రతి ఇంటకి కొళాయి కనెక్షన్లు ఈ.ఎపి(ఎక్స్‌టర్నలీ ఎయిడెడ్ ప్రాజెక్ట్)లో ఇచ్చేందుకు ప్రతిపాదనలు తయారు చేసి పంపాల్సి ఉందన్నారు. ఈ ప్రకారంగా జిల్లాలోని 2303 ఆవాస ప్రాంతాలలో 542 పనులు చేపట్టడానికి 2024.54 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. శాసనసభ్యులు అభిప్రాయాలను కూడా తెలుసుకొని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు. సమావేశంలో అద్దంకి, కందుకూరు, కొండపి, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ముత్తుముల అశోక్ రెడ్డి, కదిరి బాబురావు, పాలపర్తి డేవిడ్‌రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపవాస దీక్షలు

ఒంగోలు కలెక్టరేట్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఒంగోలులో ఉపవాస దీక్షలు రెండో రోజుకి చేరుకున్నాయి. దీక్షలను మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సర్వేపల్లి రవిరాజు ప్రారంభించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్‌లో శాంతియుతంగా ఉపవాస దీక్షలు చేపట్టిన మంద కృష్ణమాదిగను అరెస్టు చేయటం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్ము సుజన్, బద్దెపూడి ప్రేమానందం, గద్దల విల్సన్, మందా సుధాకర్ పాల్గొన్నారు.